నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

శంకర్ పల్లిలో కరోనా వైరస్ విజృంభణ

రంగారెడ్డి, జనవరి 14:శంకర్ పల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలో రికార్డు స్థాయిలో కరోనా వైరస్ కేసులు నమోదవుతున్నాయి. శంకర్ పల్లి కూరగాయల మార్కెట్ ను సరిచేయాల్సిన అవసరముంది. కరోనా వైరస్ అక్కడి నుండి వ్యాప్తి చెందుతుంది. ప్రభుత్వ ఆసుపత్రుల కంటే అధికంగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో టెస్టులు చేయించుకుంటున్నారు. అధికారికంగా నమోదయ్యే కరోనా వైరస్ కేసుల కంటే అనధికారికంగా ఉంటున్న కేసులు రెట్టింపు స్థాయిలో ఉంటున్నాయి. గత వారం రోజుల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. చుట్టు పక్కల ప్రాంతాలు కలుపుకొని ఒకే రోజు 13 కేసులు బయటపడ్డాయి. కరోనా వైరస్ విజృంభించడంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్ శనివారం 15-1-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 136 పేజీలు: 4 వెల: రూ.1/-

ఈ నెల 17న కాళేశ్వరానికి మంత్రి కేటీఆర్ రాక..

మహదేవపూర్, జనవరి 14:: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో దక్షిణ క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయానికి ఈ నెల 17న (సోమవారం) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఉదయం 10 గంటలకు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కన్నెపల్లిలోని లక్ష్మి పంపు హౌస్ ను సందర్శించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం మంత్రి కేటీఆర్ మొట్టమొదటిసారిగా పర్యటనకు రానుండడంతో పార్టీ శ్రేణులు, అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి.

రిపబ్లిక్ డే టార్గెట్‌గా భారీ కుట్ర..

దేశ రాజధానిలో బాంబు కలకలం

న్యూఢిల్లీ, జనవరి 14: దేశ రాజధానిలో ఢిల్లీలో గుర్తుతెలియని దుండగులు బాంబును అమర్చారు. ప్రస్తుతం ఈ ఘటన కలకలంగా మారింది. స్థానిక ఘాజీపూర్ ఫ్లవర్ మండీలో ఒక బ్యాగ్ ఉండటాన్ని స్థానికులు గమనించారు. చాలాసేపటి నుంచి బ్యాగ్ మార్కెట్‌లోనే ఉండటంతో అనుమానంతో.. పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, నేషనల్‌సెక్యూరిటీ సిబ్బంది ప్రత్యేక పరికంతో బ్యాగ్ స్కాన్ చేసి పరిశీలించారు.

ఆ బ్యాగ్‌లో పేలుడు పదార్థం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే స్థానికులను అప్రమత్తం చేసి ఆ ప్రాంతాన్ని స్వాధీనంలోకి తీసుకున్నారు. భారీగా భద్రత దళాలను మోహరించారు. ముందు జాగ్రత్తగా అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తం చేశారు. బ్యాగ్‌లో 3 కిలోల ఐఈడీ పేలుడు పరికరం ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత.. ఒక రోబో సహాయంతో ఆ బ్యాగ్‌ను వైదాన ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ భూమిలో ఎనిమిదడుగుల లోతులో ఆ పరికరంను ఉంచి బాంబ్‌ను నిర్వీర్యం చేశారు. నేషనల్ సెక్యూరిటీ గార్డు అధికారులు సమయానికి స్పందించడంతో పెద్ద ముప్పుతప్పింది. ఇంకా ఎక్కడైన బాంబులు ఉన్నాయా.. అన్న కోణంలో అధికారులు తనిఖీలు చేపట్టారు.

ఫ్లవర్ మండీ మార్కెట్ భోగి పండుగ నేపథ్యంలో ప్రజలతో రద్దీగా ఉంటుంది. కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సంవత్సరం పాటు చేపట్టిన దీక్షా స్థలం కూడా ఘాజీపూర్ మండీకి సమీపంలోనే ఉంది. గణతంత్ర దినోత్సవానికి కొద్దిరోజుల ముందే బాంబు ఘటన వెలుగుచూడటంతో నేషనల్ సెక్యూరిటీ గార్డు సిబ్బంది, స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం డీసీపీ ప్రమోద్ కుష్వాహ నేతృత్వంలో విచారణ కొనసాగుతుంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలోని సీసీఫుటేజీని అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీలో హై అలెర్ట్ కొనసాగుతుంది.

స్పేస్ ఎక్స్ ప్రయోగం సక్సెస్.. 105 చిన్న ఉపగ్రహాలను తీసుకెళ్లిన ఫాల్కన్ 9

న్యూఢిల్లీ, జనవరి 14:అమెరికాకు చెందిన స్పేస్ ఎక్స్ శాటిలైట్ ఫాల్కన్9 తన 10వ యాత్రను కంప్లీట్ చేసింది. నిన్న 105 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి క్షేమంగా భూమిపైకి తిరిగి వచ్చిందని ఆ కంపెనీ వెల్లడించింది. కంపెనీకి చెందిన ట్రాన్స్ పోర్టర్3వ మిషన్‌లో భాగంగా.. ఫ్లోరిడాలోని కేప్ కెనావెరల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్‌లోని స్పేస్ లాంచ్ కాంప్లెక్స్ నుండి 2-దశల ఫాల్కన్ 9 ప్రయోగం సక్సెస్ ఫుల్ గా నిర్వహించారు. ఫాల్కన్ 9 గత జనవరిలో ట్రాన్స్ పోర్టర్-1 మిషన్‌ను కూడా తీసుకువెళ్లింది. 2020లో కార్గో డ్రాగన్ క్యాప్సూల్‌నూ ప్రారంభించింది. ఈసారి కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ప్రభుత్వ, వాణిజ్య ఉపగ్రహాల్లో శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన 44 ఉపగ్రహాలున్నాయి. ఇవి భూమికి సంబంధించి రోజువారీ డేటాను అందించడానికి, భూమిపై ఉన్న ప్రతి భాగాన్ని ఇమేజింగ్ చేయనున్నట్టు తెలుస్తోంది.

గాలి పటాల ఎగుర వేతలో నిషేధిత దారాలు వినియోగిస్తే కఠిన చర్యలు

హైదరాబాద్, జనవరి 14: సంక్రాంతి అనగానే ప్రతి ఒక్కరికీ గుర్తుకు వచ్చేది సంప్రదాయక ఆచారాలే కాకుండా గాలిపటాలను ఎగురవేసే సందడి. పిల్లలు,యువతీ యువకులే కాకుండా పెద్దలు కూడా ఎంతో సందడిగా గాలి పటాలను ఎగుర వేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అయితే గాలి పటాలను ఎగుర వేసేప్పుడు దానికి వాడే దారం, మాంజా వంటివి ఎన్నో ప్రమాదాలకు కారణమవుతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బెంచ్ గాలి పటాలను ఎగుర వేసేప్పుడు నైలాన్, సింథటిక్ దారాలను ఉపయోగించడాన్ని, అమ్మకాలను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2017లోనే ఈ నిషేధాన్ని విధించింది.

నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని ఆయా రాష్ట్రాలను ఆదేశిస్తోంది. ఈ సంవత్సరం కూడా గాలి పటాలను ఎగుర వేసేప్పుడు నైలాన్, సీథటిక్ దారాల వినియోగించకుండా ఖచ్చితంగా నిషేధాన్ని పాటించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు తెలంగాణ అటవీశాఖ మార్గదర్శకాలను రూపొందించింది. దీనికోసం ఎవరైనా గాలి పటాలను ఎగుర వేసినా, వాటిని అమ్మినా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు పోలీస్, జీహెచ్ఎంసి, ఫారెస్ట్, ఎన్జీవో సంఘాలను వీటి కోసం వినియోగిస్తోంది. ఈ మేరకు ఫారెస్ట్ డిపార్టమెంట్ 24 గంటలూ పనిచేసేలా హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం. 18004255364ను, 040...23 231440 అందుబాటులో వుంచింది.

ఎవరైనా గాలి పటాలను ఎగుర వేసేప్పుడు నైలాన్,సిథటిక్ దారాలను, ప్రమాదకర మాంజాలను వినియోగించే వారి గురించి, అమ్మకం దారుల గురించి ఫిర్యాదు చేయాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. గాలి పటాలకు నైలాన్, సింథటిక్, చైనా మాంజాలు వినియోగించడం వల్ల మనుషులకు ప్రమాదాలు జరగడమే కాకుండా పక్షులు కూడా గాయపడి చనిపోతున్నాయి. దీని వల్ల పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన నిషేధాన్ని అమలు చేసేందుకు ఆయా శాఖలు సిద్ధమవుతున్నాయి.

మధురై అవనీయపురంలో జల్లికట్టు- 48మందికి గాయాలు

చెన్నై, జనవరి 14:కరోనా నిబంధనలు పాటిస్తూ జల్లికట్టు నిర్వహణకు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు పుదుకోట్టై జిల్లాలోని తచ్చంకురిచ్చిలో జల్లికట్టు పోటీలు ప్రారంభించారు. కాగా ఈ పోటీల్లో 600ఎద్దులను ప్రవేశమార్గం ద్వారా వదిలారు. అయితే 300మంది యువకులు ఎద్దులను అదుపుచేసేందుకు ఉత్సాహపడ్డారు. కాగా కోవిడ్ రెండు డోసుల వ్యాక్సిన్ వేయించుకున్న వారికే ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఛాన్స్ ఇచ్చారు. అయితే జల్లికట్టు పోటీలను నిర్ణీత సమయం కన్నా గంట సేపు అధికంగా నిర్వహించడంతో.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన ఎద్దుల యజమానులు వాడివాసల్ నుంచి ఎద్దులను ఇష్టానుసారంగా బయటకు వదిలారు. దీంతో ఎద్దులు రంకెలేస్తూ జనం వైపు దూసుకెళ్లాయి. దీంతో ఒకరిద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. పోలీసులు అక్కడ లాఠీచార్జ్ చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

మధురై అవనీయపురంలో జల్లికట్టు పోటీలు ప్రారంభం అయ్యాయి. పోట్లగిత్తల్ని లొంగదీసుకునేందుకు కుర్రాళ్లు పోటీ పడ్డారు. ఇక్కడ పోటీల్లో 500 ఎద్దులు బరిలో నిలవగా.. 300 మంది యువకులు ఎద్దులను అదుపు చేయడానికి ప్రయత్నించారు. పోటీలను వీక్షించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారు. అయితే ఈ పోటీల్లో భాగంగా 48 మంది గాయాలు అయినట్టుగా ఓ వైద్యాధికారి తెలిపినట్టుగా ఏఎన్ఐ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది.

న్యాయ శాస్త్రంలో అశ్వాపురం యువకుడి అత్యుత్తమ ప్రతిభ

ఖమ్మం, జనవరి 14: పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యానైనా సాధింవచ్చని నిరూపించాడు ఆ యువకుడు. అంతేగాకుండా పలువురి ప్రశంసలందుకున్నాడు. ఇంతకీ ఎవరు ఆ యువకుడు.. ఏం సాధించాటు అంటే?. అశ్వాపురంకు చెందిన ఓ గిరిజన విద్యార్థి న్యాయశాస్త్రంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. పట్టుదలతో కృషిచేస్తే ఎంతటి లక్ష్యాన్నైనా సులువుగా సాధించవచ్చని నిరూపించాడు. న్యాయ శాస్త్రంలో అత్యున్నత విశ్వవిద్యాలయమైన నల్సార్ యూనివర్సిటీ అఫ్ లా లో సీటు సాధించి, యూజీసీ నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్, జెఆర్ఎఫ్ లో అర్హత సాధించడమేకాక, ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్షల్లో మెరిట్ సాధించి ఏపీపీ ఉద్యోగం సాధించి గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచాడు. యువతలో పట్టుదల ఉంటే ఎటువంటి అవకాశాలనైనా అందిపుచ్చుకోవచ్చునని నిరూపించారు. ఈ విద్యార్థి ప్రతిభను పలువురు అభినందిస్తున్నారు.

ఖమ్మం జిల్లాలోని అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన గిరిజన యువకుడు జి.అశోక్ శివరాం నాయక్. తండ్రి వీరాస్వామి ఓ ఉపాధ్యాయుడు. తల్లి గృహిణి. శివరాం నాయక్ అశ్వాపురంలో పదో తరగతి వరకు విద్యనభ్యసించాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత శిఖరాలని అధిరోహించాలనే లక్ష్యంగా తన ఉన్నత చదువులు హైదరాబాద్, ఢిల్లీ, గుజరాత్ లో పూర్తి చేసాడు. డిగ్రీ, ఎల్ ఎల్ బి పూర్తి చేసిన అనంతరం అయన కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (సీఎఎల్టీ) ప్రవేశ పరీక్షలో అత్యధిక స్కోరు సాధించి భారతదేశంలో కెల్లా అత్యున్నత ప్రతిష్టాత్మకమైన ' లా ' విశ్వవిద్యాలయమైన నల్సార్ విశ్వవిద్యాలయంలో సీటు దక్కించుకొని మాస్టర్ ఇన్ క్రిమినల్ లా పూర్తి చేసాడు. అంతటితో ఆగలేదు.. అయన యూజీసీ నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్, జూనియర్ రీసెర్చ్ ఫెల్లోషిప్ (జేఆర్ఎఫ్) లో అర్హత సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ చేస్తుండగానే ఆయనకు తెలంగాణ పోలీస్ అకాడమీలో పోలీస్ అధికారులకు న్యాయ శాస్త్రం పై శిక్షణ అందించే అవకాశం దక్కింది. దీంతో చిన్న వయసులోనే ఎంతో మంది పోలీసు అధికారులకు న్యాయ శాస్త్రంపై శిక్షణ అందించాడు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా నిర్వహించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకానికి ఎంపికై కామారెడ్డి కోర్ట్ లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉద్యోగం సాధించాడు. అంతేకాక గ్రామీణ ప్రాంతం నుండి న్యాయ శాస్త్రంలో ఆసక్తి కనబరిచిన ఇద్దరు గ్రామీణ పేద విద్యార్థులకు ఆయన ఉచితంగా శిక్షణ అందించాడు. దీంతో వారు ఇరువురూ సైతం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉద్యోగం సాధించడం విశేషం. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ? భవిష్యత్తులో తాను న్యాయ వ్యవస్థలో అత్యున్నత శిఖరాలను అధిరోహించడమే కాక గిరిజన ప్రాంత వాసుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే న్యాయ శాస్త్రంలో రాణించాలనుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువకులకు తన సలహాలు, సూచనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి న్యాయ శాస్త్రంలో అత్యున్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న యువకుడు అశోక్ శివ రామ్ నాయక్ ను పలువురు ప్రముఖులు అభినందించారు.

రైతు బంధుతో తెలంగాణలోని ప్రతి ఇంటా సంక్రాంతి: ఎర్రబెల్లి

హైదరాబాద్, జనవరి 14:తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయతక్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజామోద, ప్రజోపయోగ పథకాలతోపాటు, రైతు అనుకూల, రైతులకు మేలు చేసే రైతు బంధు, రైతు బీమా, రుణ మాఫీ వంటి పథకాల ద్వారా నిజమైన సంక్రాంతి వచ్చిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ వచ్చే నాటికి దండుగగా మారి, రైతంటే, పిల్లను ఇవ్వడానికి కూడా ముందుకు రాని పరిస్థితి నుంచి, పంటల పెట్టుబడిగా రైతు బంధుని ప్రతి ఏటా ఎకరాకు 10వేల చొప్పున ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. సాగునీరందిస్తూ, 24 గంటలపాటు కోతలు లేని, నాణ్యమైన ఉచిత విద్యుత్‌ని అందిస్తూ, రైతుల రుణాలను మాఫీ చేస్తూ, రైతులకు ప్రభుత్వమే బీమా చేస్తూ, చివరకు పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని చెప్పారు.

కేసీఆర్ వంటి సీఎం దేశంలోనే కాదు చరిత్రలో లేరన్నారు. 65లక్షల మంది రైతులకు 50వేల కోట్ల రైతు బంధు, 70వేల మంది రైతు కుటుంబాలకు 3,500 కోట్ల బీమా క్లెయిమ్ లు ఇస్తున్నామన్నారు. రైతాంగానికి ఉచిత విద్యుత్ కింద ఏటా 10వేల కోట్లు, పంటల కొనుగోలు కోసం 30వేల కోట్లు వెచ్చిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. సాగు విస్తీర్ణాన్ని 2 కోట్ల 4 లక్షల ఎకరాలకు పెంచి, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై 2లక్షల 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఏకైక సీఎం కేసిఆర్ అన్నారు. సిఎం కేసిఆర్ హయాంలోనే రైతాంగానికి అసలైన సంక్రాంతి పండుగ వచ్చిందని తెలిపారు.

పిల్లలకు థర్డ్‌వేవ్ ఎక్కువ ప్రమాదకరం..

న్యూఢిల్లీ, జనవరి 14: దేశంలో కరోనా సెకండ్ వేవ్ తగ్గుముఖం పడుతుందనుకునే లోపే ఒమిక్రాన్ రూపంలో మళ్లీ దాడి మొదలైంది. గత కొన్ని రోజులుగా కనీవినీ ఎరుగని స్థాయిలో రోజువారీ కోవిడ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. సాధారణ ప్రజల నుంచి ప్రముఖుల వరకు వైరస్ బారిన పడుతున్నారు. అయితే ఒమిక్రాన్ చిన్నారులను కూడా విడిచిపెట్టడం లేదు. ఈ వేవ్‌లో చిన్నారులు ఎక్కువ ప్రభావితులు అవుతారని శాస్త్రవేత్తలు కూడా చెబుతున్నారు. దీంతో తల్లిదండ్రుల్లోనూ ఆందోళన పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పిల్లల విషయంలో ఏం చేయాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో చూద్దాం!కరోనా వ్యాప్తికి సంకేతంగా నిలిచే ఆర్ నాట్ విలువ 10కంటే ఎక్కువ రేట్లతో వచ్చే ఒమిక్రాన్ పిల్లలలో కనిపించే అత్యంత అంటు వ్యాధి అని ఎయిమ్స్ వైద్యుడు రాకేష్ లోధా తెలిపారు. మొదటి రెండు వేవ్‌లలో పిల్లల జోలికి ఎక్కువ రాకపోయినా ఒమిక్రాన్ ద్వారా వచ్చే యూడో వేవ్‌లో మాత్రం చాలా మంది చిన్నారులు, నెలల పిల్లలు కూడా వైరస్ బారిన పడే అవకాశాలున్నాయన్నారు. అయితే అందులో చాలా మందికి లక్షణాలు లేకున్నా పాజిటివ్ రాగా.. మరి కొంత మందికి స్వల్ప లక్షణాలు కనిపించాయి.పిల్లలపై కోవిడ్ ప్రభావంపై ఎయిమ్స్ నిర్వహించిన సెమినార్‌లో పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్ లోధా మాట్లాడుతూ.. పిల్లలు వైరస్‌కు ప్రభావితం కావడానికి చాలా కారణాలు ఉన్నాయని చెప్పారు. దీనికి మొదటి కారణం ఒమిక్రాన్ అని తెలిపారు. అంతేగాక పిల్లలపై జాగ్రత్తలు తగ్గించడం, అన్ని ప్రాంతాలు పూర్తిగా అన్‌లాక్ అవ్వడం, సామూహికంగా సమావేశమడం, భౌతిక దూరం పాటించకపోవడం, మాస్క్‌లు ధరించకపోడం వైరస్ వ్యాప్తికి మూల కారణమని తెలిపారు. అయితేవ్యాధి బారిన పడే పిల్లల సంఖ్య గణనీయంగా పెరగలేదని, కేసుల సంఖ్య పెరుగుదలకు అనుగుణంగా కొద్దికొద్దిగా పెరిగాయని డాక్టర్ లోధా చెప్పారు.

అమెరికాలోని ఆసుపత్రుల నుంచి వచ్చిన కొన్ని నివేదికలతో ప్రస్తుత వేవ్‌లో పిల్లలలో అనారోగ్యం తీవ్రత గురించి ఆందోళన పెరిగింది. ఆసుపత్రిలో చేరుతున్న పిల్లల సంఖ్య పెరిగినట్టు చూస్తున్నారని ఎయిమ్స్, న్యూఢిల్లీ, డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా పేర్కొన్నారు.

నకిలీ నోట్ల ముఠా గుట్టు రట్టు - ఐదుగురి అరెస్ట్

కరీంనగర్ జనవరి 14 (నేటినిజం ప్రతినిధి): దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా గుట్టును సుల్తానాబాద్ పోలీసులు ఛేదించారు. నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ఐదుగురిని అరెస్టు చేయడంతో పాటు వారి వద్దనుండి 77,400 రూపాయల నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎసీపీ సారంగపాణి కేసు వివరాలు వెల్లడించారు.

నకిలీ నోట్లు చలామణి చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సుల్తానాబాద్ ఎస్ఐ ఉపేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది సుల్తానాబాద్ పట్టణంలోని చెరువు కట్ట వద్ద మాటు వేసి కాల్వశ్రీరాంపూర్ కు చెందిన చల్లా రాయమల్లు, బసంతనగర్ జిడి నగర్ కు చెందిన కొమిరే రాజు, కాల్వశ్రీరాంపూర్ కు చెందిన దారంగుల వెంకటి లను అదుపు లోకి తీసుకొని 77 వేల 400 రూపాయల నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నారన్నారు. వారిని విచారించిన అనంతరం కరీంనగర్ లో నకిలీ నోట్లు ముద్రిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర వెళ్లి కాల్వశ్రీరాంపూర్ కు చెందిన దుగ్యాల అనిల్ ను అదుపులోకి తీసుకోవడంతో పాటు నకిలీ నోట్లు ముద్రిస్తున్న ప్రింటర్, స్కానర్, కట్టర్ తో పాటు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ముఠాలో కాల్వశ్రీరాంపూర్ కు చెందిన పెండం నగేష్ ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నామన్నారు.

చరిత్రలో నేటినిజం



మంత్రి అవంతి శ్రీనివాస్ కి కరోనా

అమరావతి, జనవరి 14:కరోనా మహమ్మారి బారిన ఎంతో మంది సెలబ్రిటీలు ఇప్పటికే పడ్డారు. కాగా పొలిటిషియన్స్ కూడా వరుసగా కరోనాకి బలి అవుతున్నారు. కాగా రీసెంట్ గా ఏపీ రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ కి కరోనా పాజిటీవ్ గా నిర్ధారణ అయింది. కాగా తనకు స్వల్ప లక్షణాలు ఉండటంతో కరోనా టెస్ట్ చేయించుకోగా కరోనాగా నిర్ధారణ అయిందని వెల్లడించారు. దీంతో తన ఇంట్లో నే ఐసోలేషన్ లో ఉన్నట్టు ఆయన ప్రకటించారు. అయితే తనను ఇటీవల కలిసిన వారందరూ కరోనా నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని మంత్రి అవంతి శ్రీనివాస్ కోరారు. అలాగే లక్షణాలు ఉన్న వారు క్వారెంటెన్ లో ఉండాలని విజ్ఞాప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రజలు అందరూ కూడా కరోనా, ఓమిక్రాన్ పట్ల జగ్రత్తగా ఉండాలని సూచించారు. అందరూ కూడా రెండు డోసుల కరోనా వ్యాక్సిన్ ను తీసుకోవాలని అన్నారు. మాస్క్ లను తప్పనిసరిగా ధరించాలన్నారు.

2 లక్షల మంది పిల్లలకు కోవిడ్ వ్యాక్సిన్ వేశాం: ప్రభుత్వం

పుణె, జనవరి 14:: మహారాష్ట్రలోని పుణెలో 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు ఉన్న దాదాపు 2 లక్షల మంది పిల్లలకు ఒకే వ్యాక్సినేషన్ వేసినట్లు అధికారులు చెప్పారు. జనవరి 12 వరకు పుణె జిల్లాలో 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 2,12,735 మంది లబ్ధిదారులు తమ మొదటి డోస్ కోవిడ్-19 వ్యాక్సిన్‌ని పొందారని అధికారులు తెలిపారు. ఇందులో 15-18 ఏళ్ల మధ్య 5.53 లక్షల మంది ఉన్నారని, పూణె నగరంలో సుమారు 52,000 మంది టీనేజర్లకు కోవిడ్-19 టీకాలు వేసినట్లు ఒక అధికారి తెలిపారు.

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనది ఇండియన్ ఆర్మీ

(15 జనవరి 'భారత ఆర్మీ దినం' సందర్భంగా)

15 జనవరి 1949 రోజున చివరి బ్రిటీష్ కమాండర్-ఇన్-ఛీఫ్ జనరల్ ఫ్రాన్సిస్ బుచ్చర్ నుండి భారత తొలి కమాండర్-ఇన్-ఛీఫ్‌గా ఫీల్డ్ మార్షల్ కె యం కరియప్ప భాద్యతలు చేపట్టిన శుభ వేళకు గుర్తుగా భారత ఆర్మీ 'భారత సేన దినోత్సవం (ఇండియన్ ఆర్మీ డే)' ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ పర్వదిన వేడుకలలో భాగంగా ఢిల్లీలోని ఆర్మీ ప్రధాన కార్యాలయం, దేశవ్యాప్తంగా విస్తరించిన అన్ని ఆర్మీ విభాగాల్లో ఘనంగా సాయుధ కవాతులు, ఆధునిక ఆయుధ సంపత్తి ప్రదర్శనలతో పాటు 'ఇండియా గేట్ - అమర్ జవాన్ జ్యోతి' వద్ద దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు శ్రద్ధాంజల గటించడం పరిపాటిగా మారింది. 74వ ఆర్మీ డే-2022 ఉత్సవాల్లో భాగంగా వీరత్వం, అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు సాహస పురస్కారాలు (గాలంట్రీ ఆవార్స్) ప్రదానం చేయడం, అసాధారణ సేవలు అందించిన భారత వీర సైనికులను గుర్తించడం సముచితంగా ఉంది.

దేశం ఎదుర్కొన్న సరిహద్దు పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాదుల చొరబాట్లు, అంతర్గత ఘర్షణల్లో తమ అమూల్య ప్రాణాలను అర్పించిన భరతమాత ముద్దు బిడ్డలను గుర్తు చేసుకోవడం, శ్రద్ధాంజలి ఘటించడం, అమర జవాన్ల కుటుంబాలకు నీడగా ఉంటూ చేయూత ఇవ్వడం లాంటి పలు దేశ భక్తి కార్యక్రమాలను విధిగా పౌర సమాజం నిర్వహించాలి.

భారత సైనిక చరిత్ర:

క్రీస్తుకు పూర్వం 3300 - 1300 మధ్య కాలంలోనే భారత దేశం మిలటరీ సామర్థ్యాలను కలిగి ఉన్నది. అలెక్జాండర్ కాలం నుంచి మౌర్య, శాతవాహన, గుప్త, విజయనగర, చాళుక్య, చోళ రాజ్యాలు అవసర సమయాల్లో సైనిక బలగాలను వినియోగించడం జరిగింది. మొఘల్స్ కాలంలోనే ఆసియాలో యుద్ధాలు జరగడం, బ్రిటీష్ భారతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ మిలటరీ బలగాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం, భారత ప్రాంతీయ రాజులను ఓడించడంలో ఆర్మీ పాత్ర ఉన్నది. మె?దటి ప్రపంచ యుద్ధంలో ఒక మిలియన్ భారత సైన్యం పాల్గొనడం, 90,000 వరకు అమరత్వం పొందడం చూశాం. 1946లో స్వాతంత్ర్యం కోసం సిపాయిల తిరుగుబాటుతో పాటుగా పలువురు దేశభక్తిగల సైనికుల పదవి విరమణలు తృణప్రాయంగా జరిగాయి.

ఆధునిక అభేద్య భారత సేన:

భారత స్వాతంత్ర్యానంతరం 15 జనవరి 1949న దేశ ఆర్మీ మన అదీనంలోకి వచ్చింది. 1962లో ఇండో-చైనా యుద్ధం, 1971లో ఇండో-పాక్ యుద్ధం, 1999లో కార్గిల్ యుద్ధం లాంటివి భారత ఆర్మీ సత్తాను చాటాయి. 'సర్వీస్ బిఫోర్ సెల్ఫ్' అనే ఆదర్శ నినాదంతో భారత ఆర్మీ దేశ సమగ్రత, భద్రత, బాహ్య అంతర్గత శాంతి స్థాపనలో అద్వితీయ సేవలను అందిస్తున్నది. అత్యాధునిక భారత ఆర్మీకి చేదోడు వాదోడుగా నావికా, వైమానిక దళాలు దేశ రక్షణలో అసాధారణ సేవలను అందిస్తున్నాయి. భారత రాష్ట్రపతి సుప్రీమ్ కమాండర్‌గా భారత త్రివిధ దళాలు నిరంతరం దేశ సరిహద్దులను కాపాడడంలో చైనా, పాకిస్థాన్ లాంటి సరిహద్దు దేశాల కుటిల యత్నాలకు ధీటైన సమాధానాలు ఇవ్వడంలో తమ సత్తాను చాటుతూనే ఉన్నాయి. 01 ఏప్రిల్ 1895న బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ, 26 ఫిబ్రవరి 1950న పూర్తి స్థాయిలో ఇండియన్ ఆర్మీ ఏర్పాటు చేయబడ్డాయి. నేడు ఇండియన్ ఆర్మీలో 12.37 లక్షల సైనిక సిబ్బంది, 9.6 లక్షల రిజర్వ్ బలగాలు ఎల్లవేళల సిద్ధంగా ఉన్నాయి. ఆర్మీ ఏవియేషన్ కోర్‌లో 315 ఏయిర్ క్రాఫ్టులు, ధృవ/చేతక్/ఛీతా హెలీకాప్టర్లు, అర్జున/అభయ్/టాటా కెస్ట్రెల్ ట్యాంకులు, అగ్ని/ క్రూజ్/ప్రహార్/శౌర్య/నాగ్ లాంటి క్షిపణులు, యుద్ధ క్షేత్ర వాహనాలు, గన్స్ లాంటి అనేక అత్యాధునిక ఆయుధ సంపత్తితో శత్రు దేశాల వెన్నులో వణుకు పట్టిస్తున్నాయి.

భరత మాత సేవలో ప్రాణాలను సహితం తృణప్రాయంగా అర్పించే అత్యంత ధైర్యసాహసాలు కలిగిన భారత సేనల సేవలు అనిర్వచనీయం, అభినందనీయం. భారత సైనికుల అద్వితీయ పోరాట పటిమను ప్రస్తుతిస్తూ, వారి అనితరసాధ్య సాహస జీవితాలను ఆదర్శంగా తీసుకుంటూ, ప్రతి భారత పౌరుడు గుండెల నిండా దేశభక్తిని నింపుకుంటూ, మనసార 'జై జవాన్ ; జై కిసాన్' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా, శత్రువుల గుండెలు అదిరి చెదిరేలా నినదిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కేసీఆర్ బాటలో స్టాలిన్
పేదింటి అమ్మాయిల పెళ్ళికోసం 750 కోట్లు

చెన్నై, జనవరి 14:పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకోసం తెలంగాణలో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు సీఎం కేసీఆర్. ఇప్పుడదే బాటలో తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా నడుస్తున్నారు. ఆడపిల్లల పెళ్ళిళ్ల పథకాన్ని ప్రారంభించారు స్టాలిన్. దీనిలో భాగంగా బిడ్డ పెళ్ళి చేసే వధువు కుటుంబానికి ఆర్థిక సహాయమే కాదు ఎనిమిది గ్రాముల బంగారు కాసుని అందజేయనున్నారు. 94 వేల మందికి పైగా అమ్మాయిల వివాహానికి? ఏకంగా 750 కోట్లు కేటాయించింది తమిళనాడు సర్కారు. అలాగే రిటైర్డ్ పురోహితుల పింఛన్ పథకాన్ని కూడా ఆయన తాజాగా ప్రారంభించారు. గతంలో 3000 ఉన్న పురోహితుల పింఛను నాలుగు వేలకు పెంచారు. దీంతో తమిళనాడులో ఉన్న 1804 మంది పురోహితులు లబ్ధి పొందనున్నారు.

గాంధీకి పోటెత్తిన కరోనా బాధితులు..
ఒక్కరోజే 28 మంది చేరిక!

హైదరాబాద్, జనవరి 14:తెలంగాణలో కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రికార్డు స్థాయిలో కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలో గాంధీ ఆస్పత్రికి మళ్లీ కోవిడ్ బాధితులు పోటెత్తుతున్నారు. ఆస్పత్రిలో శుక్రవారం ఒక్కరోజే 28 మంది చేరారు. దీంతో ఆస్పత్రిలో బాధితుల సంఖ్య 111కు చేరింది. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్లో 11 మంది గర్భిణులు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. వీరిలో మరో ఎనిమిది మంది బ్లాక్‌ఫంగస్ బాధితులు కూడా ఉన్నారు.

కరోనా బాధితులు మళ్లీ క్రమంగా పెరుగుతుండటంతో ఆస్పత్రి వైద్యులు అప్రమత్తమయ్యారు. సాధారణ అడ్మిషన్లను, సర్జరీలను నిలిపివేశారు. ప్రధాన బిల్డింగ్‌లోని సెకండ్ ఫ్లోర్ రోగులతో పూర్తిగా నిండిపోవడంతో కొత్తగా వచ్చే రోగుల కోసం మూడో వార్డును సిద్ధం చేస్తున్నారు.

స్కాచ్ విస్కీపై టారిఫ్‌లు తగ్గించాలని కోరిన బ్రిటన్..

న్యూఢిల్లీ, జనవరి 14:బ్రిటన్, భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలయ్యాయి. భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్, బ్రిటిష్ ట్రేడ్ సెక్రటరీ అన్నె-మారీ ట్రెవెల్లిన్ మధ్య అధికారిక చర్చలు గురువారం ప్రారంభమయ్యాయి. స్కాచ్ విస్కీపై టారిఫ్‌లు తగ్గించాలని భారత్‌ను బ్రిటన్ కోరింది. భారత సేవల టెక్ రంగాల లభ్యతను మరింత విస్తృతపరచాలని విన్నవించింది. కాగా భారతీయులకు బ్రిటన్ వీసాలకు చౌకగా అందించాలని భారత్ కోరింది. వాణిజ్య అవరోధాలను తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్టు స్పష్టం చేసింది. ఇరుదేశాల మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేయాలని భావిస్తున్నట్టు భారత్ అభిలాషించింది. భారత్ ? బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యా న్ని 2030 నాటికి రెట్టింపు చేయాలని భావిస్తున్నట్టు భారత్ పేర్కొంది. వాణిజ్య చర్చల్లో భాగంగా ఇరుదేశాలకు పరస్పర ప్రయోజనం కలిగించే అంశాలపై ప్రాథమికంగా దృష్టిసారిం చాలని నిర్ణయించాం.

ఏకాభిప్రాయానికి ఎక్కువ అవకాశాలున్న అంశాలపై దృష్టిపెడుతున్నాం. ఇందుకోసం కొన్ని నెలల నిర్దేశిత సమయాన్ని కాలపరిమితిగా నిర్ణయిస్తామని మంత్రి పీయూష్ గోయెల్ వెల్లడించారు. పరస్పర ప్రయోజనాలతో వాణిజ్యాన్ని విస్తరిస్తామని, వృద్ధి తోపాటు ఉపాధి కల్పనకు కొత్త వేదికలను తెరుస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశా రు. ఈ మేరకు గురువారం ఆయన ట్వీట్ చేశారు. ప్రారంభ దశలోనే ఇరు ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం కుదురుతుందని అభిప్రాయపడ్డారు. ఏడాది కాలం లోనే ఈ వాణిజ్య చర్చలను పూర్తి చేస్తామని విశ్వాసం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో వాణిజ్య చర్చల సందర్భంగా యూకే ప్రధాన మంత్రి బోరిస్ జాన్సన్ స్పందించారు. యూకేలో ప్రపంచ స్థాయి వ్యాపారాలున్నాయి.

స్కాచ్ విస్కీ డిస్టలర్ల నుంచి ఫైనాన్సియల్ సర్వీసులు, పునరుత్పాదక సాంకేతికత వరకు అనేక వ్యాపారాలకు నిలయమైనందుకు గర్వంగా ఉందన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వర్ధమాన దేశాలకు అవకాశాలను అందిస్తున్నట్టు చెప్పారు. కాగా జపాన్, న్యూజి లాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో బ్రిటన్ వాణిజ్య ఒప్పందాలు నిలిచిపోయాయి. వాణిజ్య పరిమాణం అంశాల్లో నష్టాన్ని భర్తీ చేయాలని బ్రిటన్ కోరుతుండడంతో ఇందుకు కారణంగా ఉంది.

ఐటీఐ కళాశాల పనులను పరిశీలించిన రఘునందన్ రావు

మెదక్, జనవరి 14:దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని అసంపూర్తిగా ఉన్న ఐటిఐ కళాశాల పనులను పరిశీలించారు. ఐటిఐ కళాశాల పనులను త్వరగా పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నేతలు ఉన్నారు.

మత్స్య పరిశ్రమ ప్రగతి లక్ష్యంగా "ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ చాలెంజ్"

న్యూఢిల్లీ, జనవరి 14:దేశంలో, మత్స్య పరిశ్రమకు, రొయ్యలసాగుకు ఎదురయ్యే సవాళ్లకు స్టార్టప్ కంపెనీలు తమ సృజనాత్మక పరిష్కారాలను వెల్లడించేలా తగిన వేదికను ఏర్పాటు చేసేందుకు 'ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ చాలెంజ్'' పేరిట రూపొందించిన పోటీని కేంద్ర మత్స్యశాఖ ప్రారంభించింది. స్టార్టప్ ఇండియా, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖలతో కలసి జనవరి 13వ తేదీన కేంద్ర మత్స్యశాఖ ఈ పోటీకి శ్రీకారం చుట్టింది. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రి పర్షోత్తమ్ రూపాలా, సహాయమంత్రి డాక్టర్ ఎల్. మురుగన్.ల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఇన్ ల్యాండ్ ఫిషరీస్ శాఖ సంయుక్త కార్యదర్శి సాగర్ మెహ్రా ప్రారంభోపన్యాసంతో ప్రారంభోత్సవ కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్య రంగంలో ఎదురయ్యే సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనడంలో యువజనుల ప్రతిభను సద్వినియోగం చేసుకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సముద్ర మత్స్యవనరుల శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జె. బాలాజీ మాట్లాడుతూ, మత్స్య పారిశ్రామిక రంగంలో ఇప్పటికీ వెలికి తీయని అంశాలతో వివిధ రకాల ఉపాధి అవకాశాలు ముడివడి ఉంటాయని, మత్స్యకారులు, మత్సరంగంలోని రైతులకు విస్తృత ప్రయోజనాలు అందించేందుకు ఇవి దోహదపడతాయని ఆయన అన్నారు.

మత్స్యశాఖ కార్యదర్శి జతీందర్ నాథ్ స్వైన్ మాట్లాడుతూ, అతివేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధానమైన ఉత్పాదనా రంగాల్లో మత్స్య పారిశ్రామిక రంగం కూడా ఉందని అన్నారు. మత్స్య రంగంనుంచి అసలు సిసలైన ప్రయోజనాలను రాబట్టుకు నేందుకు,.. ఉత్పత్తిని, ఉత్పాదనా శక్తిని, మత్స్యకారుల వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచేందుకు మరింత సాంకేతిక పరిజ్ఞాన ప్రతిభ అవసరమవుతుందని అన్నారు.

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ సహాయమంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఈ మాట్లాడుతూ,.. దేశ ఆర్థికవృద్ధిలో, బహుముఖ అభివృద్ధిలో మత్స్య రంగం ఎంతో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మత్స్య శాఖను ''నూర్యోదయ రంగం''గా ఆయన అభివర్ణించారు. సమానత్వంతో కూడిన, సమ్మళిత వృద్ధి ద్వారా విస్తృతమైన ప్రయోజనాలను అందించే సామర్థ్యం మత్స్య రంగానికి ఉన్నదని అన్నారు. దేశవ్యాప్తంగా కోటీ 45లక్షల మందికి ఉపాధి కల్పించి, 2.8కోట్ల మంది మత్స్యకారులకు జీవనోపాధిని కల్పించేందుకు బలమైన ఛోదక శక్తిగా మత్స్య రంగం మారగదలని ప్రభుత్వం గుర్తించినట్టు ఆయన చెప్పారు. ఈ రంగంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలకు, సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మక ఆవిష్కరణల ద్వారా తమ వంతు పరిష్కారాలను సూచించేందుకు ఔత్సాహిక, క్రియాశీలులైన యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మత్స్య పరిశ్రమక, రొయ్యల సాగు రంగాల విస్తృత సామర్థ్యాన్ని గురించి కేంద్రమంత్రి వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతిలో మత్స్య రంగానికి ఎంతో కీలకపాత్ర ఉంటుందన్నారు. ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ చాలెంజ్ కార్యక్రమాన్ని సానుకూలం గా వినియోగించుకోవాలని యువమేధావు లకు విజ్ఞప్తి చేశారు. మత్స్య రంగానికి ఎదురయ్యే వివిధ రకాల సవాళ్లకు పరిష్కారాలను వెలుగులోకి తెచ్చేందకు ఈ గ్రాండ్ చాలెంజ్.ని ఒక వేదికగా వినియోగించుకోవాలని సూచించారు. మత్స్యరంగం విలువల వ్యవస్థలో ఎదురయ్యే సమస్యలన్నింటికీ తగిన పరిష్కారాలను రూపొందించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం హెక్టారు విస్తీర్ణంలో సగటు ఉత్పత్తిని 3 టన్నులనుంచి ఐదు టన్నులకు పెంచేలా, ఎగుమతి ద్వారా ఆదాయం రెట్టింపు అయ్యేలా, రొయ్యల సాగులో దిగుబడి అనంతర నష్టాలు 25శాతం నుంచి 10శాతానికి తగ్గేలా ఈ పరిష్కారాలు ఉండాలన్నారు.

మత్స్యశాఖ ప్రారంభించిన "ఫిషరీస్ స్టార్టప్ చాలెంజ్'' పోటీ దరఖాస్తు చేసుకోవడానికి 45రోజుల గడువు ఉంటుంది. ఇంటర్నెట్.లోని స్టార్టప్ ఇండియా ఎ ఈ ం ట్ ల ్ (లిలిలి.బబిజీతీబిబీజూతినిటతిజీ.ణనీల.తిని)పై ఈ పోటీ అందుబాటులో ఉంటుంది. ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ చాలెంజ్ కింద,. ఈ దిగువన ఇచ్చిన అంశాలు, ఇతివృత్తాలపై పోటీకోసం దరఖాస్తు చేసుకోవచ్చు. సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించి, అభివృద్ధి చేయడం/ మత్స్యకారులకు, చేపల రైతులకు మరింత మెరుగైన ధరలు లభించేలా ఉత్పాదనను పెంచేందుకు తగిన పరిష్కారాలను రూపొందించడం... మత్స్యకారులు, చేపల రైతులు తమ చేపల ఉత్పాదనలకు తగిన విలువ జోడింపు లభించి, వృధా కనీస స్థాయికి తగ్గిపోయేలా చూసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం.. దిగుబడి అనంతర సమస్యలకు తగిన పరిష్కారాలను రూపొందించడం... భూమి కోతను, జలాశయాల్లో ఒండ్రు మట్టిని తగ్గించడం, తీరప్రాంతం కోసం పర్యావరణహితమైన పరిష్కారాలను రూపొందించడం...ఇలాంటి ఇతివృత్తాలపై పోటీకి దరఖాస్తు చేసుకోవచ్చు.

మత్స్య పారిశ్రామిక రంగంలో అంతర్గతంగా స్టార్టప్ కంపెనీల రూపకల్పనా సంస్కృతిని పెంపొందించడానికి ఈ పోటీ దోహదపడుతుందని భావిస్తున్నారు. తద్వారా, ఇందుకోసం ఒక ఔత్సాహిక క్రియాశీలక నమూనాకు పునాదులు పడతాయన్నది ఆలోచన. ఈ పోటీ నిర్వహణ కోసం కేంద్ర మత్స్యశాఖ రూ. 3.44కోట్ల రూపాయలమేర నిధులను కేటాయించింది. చాలెంజ్ పోటీలో విజేతలుగా ఎంపికైన 12 కంపెనీలకు రూ. 2లక్షల చొప్పున నగదు పురస్కారం అందిస్తారు. తమ భావనలను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టుగా (పి.ఒ.సి.గా) రూపొంతరం చెందించినందుకు ఎంపిక చేసిన పది స్టార్టప్ కంపెనీలకు పురస్కారాలు అందిస్తారు. చివరి రౌండులో విజేతలుగా నిలిచిన వారు, తమ భావనలను వాణిజ్య ప్రాతిపదికన ప్రయోగాత్మక ప్రాజెక్టులుగా మార్చడానికి, జనరల్ కేటగిరీ కింద 20 లక్షల రూపాయలు, ఎస్.సి., ఎస్.టి.లకు, మహిళలకు అయితే రూ. 30లక్షలు సహాయంగా అందిస్తారు.

"ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ చాలెంజ్" పోటీ ప్రారంభోత్సవానికి వివిధ భాగస్వామ్య వర్గాల ప్రతినిధులు హాజరయ్యారు. కీలకమైన స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక నిపుణులు, ఔత్సాహికులు, పెట్టుబడిదార్లు, ఇంకుబేటర్లు, విధాన నిర్ణయకర్తలు హాజరయ్యారు. కేంద్ర మత్స్యశాఖకు చెందిన మత్స్యరంగం గణాంక వ్యవహారాల డైరెక్టర్ ముకేశ్ వందన సమర్పణతో ప్రారంభోత్సవం ముగిసింది. అతిథులకు, ఆహూతులైన ఇతరులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ చాలెంజ్ పోటీ విజయవంతం కావాలన్న ఆశాభావాన్ని ముకేశ్ వ్యక్తం చేశారు.

ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ చాలెంజితో పాటుగా, ఇలాంటి ప్రభావవంతమైన మరిన్ని పోటీల ద్వారా స్థూల స్థాయిలో మత్స్య పరిశ్రమ రంగంలో సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేయాలని కేంద్ర మత్స్యశాఖ కృషి చేస్తోంది. వివిధ భాగస్వామ్య వర్గాల సహాయ, సహకారా లతో ఈ లక్ష్యం సాధించబోతోంది. స్వావలంబనతో కూడిన జాతి నిర్మాణమే లక్ష్యంగా దేశాన్ని 'ఆత్మనిర్భర భారత్'గా తీర్చిదిద్దేందుకు తగిన సేవలందించాలని మత్స్యశాఖ భావిస్తోంది.

24క్యారట్ గోల్డ్ ఐస్ క్రీమ్ - ఎక్కడో తెలుసా

న్యూఢిల్లీ, జనవరి 14:ఐస్ క్రీమ్ లో ఎన్నో ఫ్లేవర్స్ ఉంటాయన్న సంగతి తెలిసిందే. అయితే మీకు 24క్యారట్ గోల్డ్ తో చేసిన ఐస్ క్రీమ్ గురించి మీకు తెలుసా. ఇంతకీ ఈ 24క్యారట్ గోల్డ్ ఐస్ క్రీమ్ ఎక్కడ దొరుకుతుందో తెలుసా హైదరాబాద్ లో. బంజారాహిల్స్ లో ఈ ఐస్ క్రీమ్స్ దొరుకుతున్నాయట. అది కూడా అందుబాటు ధరలోనేనండోయ్. బంజారాహిల్స్ లోని ఐస్ క్రీమ్ పార్లర్ లో వందలాది రకాలైన ఐస్క్రీమ్లు లభిస్తాయి. కానీ ఈ పార్లర్ కి ప్రత్యేక తీసుకొచ్చింది మాత్రం మినీ మిడాస్ ఐస్క్రీమ్. వివిధ ఫ్లేవర్ లలో రుచికరంగా ఐస్ క్రీమ్ తయారు చేసిన తర్వాత చివరకు 24 క్యారెట్ గోల్డ్ ఫాయిల్ ను అలంకరణగా అమరుస్తారు. దీంతో ఒక్కసారిగా ఐస్క్రీం కొత్త అందాన్ని సంతరించుకుంటుంది. అద్భుతమైన రుచి.. అందమైన రూపు కలిగిన ఈ ఐస్ క్రీమ్.. దాన్ని అందించే ఐస్ క్రీం పార్లర్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారుతుంది.

బంగారాన్ని తినొచ్చా.. అనే సందేహం వద్దు. పురాణ కాలంనుంచి నేటివరకు బంగారం శరీరానికి మంచిది అని అనేకమంది వైద్యులు చెబుతూనే ఉన్నారు. అలాగని బంగారాన్ని కొరుక్కుతినడం కాదు. కొద్ది మొత్తంలో ఓ పద్ధతిలో తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. అలా ఈ ఐస్క్రీమ్ అలంకరణ లో ఉపయోగించే గోల్డ్ ఫాయిల్ ఎడిబుల్ అని పార్లర్ నిర్వాహకులు అంటున్నారు. ఈ ఐస్ క్రీమ్ 500 రూపాయల దగ్గర నుంచి లభిస్తుంది. గత నాలుగేళ్లుగా ఈ ఐస్క్రీం ఇక్కడ అందిస్తున్నారు. కాగా మరోసారి సోషల్ మీడియాలో ఈ ఐస్క్రీమ్ ట్రెండ్ గా మారింది. మరి మీరు ఒకసారి టేస్ట్ చేయండి.

టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకంలో భాగమైన దీక్షా డాగర్ యష్ ఝుంగాన్‌ల

న్యూఢిల్లీ, జనవరి 14: హర్యానాకు చెందిన గోల్ఫ్ క్రీడాకారిణి దీక్షా డాగర్, జుడోకా యష్ ఝుంగాన్ ను టార్గెట్ ఒలింపిక్ స్కీమ్ (టిఒపిఎస్)కు చెందిన మౌలిక, అభివృద్ధి (కోర్ అండ్ డెవలప్‌మెంట్) బృందాలలో చేర్చారు. హర్యానాకు చెందిన ఝుజ్జార్‌కు చెందిన లెఫ్ట్ హ్యాండర్ అయిన 21 ఏళ్ళ దీక్షా డాగర్ 2017 వేసవి డెఫ్లింపిక్స్ లో రజత పతకాన్ని గెలుచుకుని, గత ఏడాది ఒలింపిక్ క్రీడలలో 50వ స్థానంలో నిలిచింది. కాగా, హర్యానాలోని పానిపట్ నుంచి యష్, మ్యాట్‌పై తనను తాను వ్యక్తం చేసుకునేందుకు వచ్చాడు. జాతీయ క్రీడా సమాఖ్య శిక్షణ, పోటీ వార్షిక క్యాలెండర్ (ఎసిటిసి) కింద కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ప్రాథమికంగా ఉన్నత స్థాయి అథ్లీట్లకు తోడ్పాటును అందిస్తుంది.

బజ్రింగ్, సునీల్‌కు ఆర్థిక సహాయం

క్రీడా మంత్రిత్వ శాఖ మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంఒసి) రెజ్లర్లు బజరంగ్ పునియా, సునీల్ కుమార్‌ల విదేశీ శిక్షణ కోసం ఆర్థిక సహాయాన్ని ఆమోదించింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంశ్య పతకాన్ని సాధించిన బజరంగ్‌కు ఇంతకు ముందు, బిజీ సీజన్ ముందుగా మాస్కోలో 26 రోజుల శిక్షణా శిబిరానికి వెళ్ళేందుకు రూ. 7.53 లక్షల మొత్తాన్ని ఆమోదించింది. అతడికి డిసెంబర్ 27న ప్రారంభమై నడుస్తున్న శిక్షణా శిబిరంలో కొనసాగేందుకు ఇప్పుడు అదనంగా రూ. 1.76 లక్షల అదనపు సహాయాన్ని అందించింది. ఈ 26 రోజుల శిబిరం జనవరి 2022న ముగియనుంది. జితేందర్, ఆనంద్‌కుమార్‌లు మల్లయుద్ధ భాగస్వామి, ఫిజియోథెరపిస్టుగా బజరంగ్ వెంట ఉన్నారు. బజరంగ్ యుడబ్ల్యుడబ్ల్యు ర్యాంకింగ్ ఈవెంట్లు, బర్మింగ్‌హామ్‌లో కామన్‌వెల్త్ క్రీడలు, చైనాలోని హాంగ్‌ఝూలో జరుగనున్న ఆసియా క్రీడలు సహా అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లలో పోటీ పడనున్నారు. నేను ఈ ఫిబ్రవరిలో ఇటలీ, టర్కీలలో జరుగనున్న ర్యాంకింగ్ సిరీస్‌లో, తర్వాత ఏప్రిల్‌లో మంగోలియాలో జరుగనున్న ఏషియన్ ఛాంపియన్ షిప్ లలో పోటీ పడాలి. ప్యారిస్ 2024లో పతకం వర్ణాన్ని మార్చుకోవాలన్న లక్ష్యంతో నేను సాధ్యమైనంత ఉత్తమంగా పోటీపడతాను, అని బజరంగ్ పేర్కొన్నాడు. గ్రీకో-రోమన్ రెజ్లర్ అయిన సునీల్ కుమార్, రొమేనియా, హంగరీలో జరుగనున్న ప్రత్యేక శిక్షణా శిబిరంలో తన మల్లయుద్ధ భాగస్వామి, కోచ్‌తో సహా పాల్గొనేందుకు రూ. 10.85 లక్షల రూపాయలను మొత్తాన్ని ఆమోదించారు. టిఒపిఎస్ డెవలప్‌మెంట్ గ్రూప్ లో భాగమైన సునీల్ ఈ విదేశీ ట్రిప్‌ను త్వరలో జరుగబోయే యునైటెడ్ వరల్డ్ ర్యాంకింగ్ రెజ్లింగ్ ర్యాంకింగ్ ఈవెంట్లకు సిద్ధం కావడానికి ఉపయోగించుకోనున్నాడు. సీనియర్ నేషనల్ చాంపియన్ షిప్స్ 2019, 2020, ఏషియన్ చాంపియన్‌షిప్ 2020, సీనియర్ నేషనల్స్ 2021లో సునీల్ స్వర్ణ పతకాలను గెలుచుకున్నాడు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా బైక్ యాత్ర ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 14:సాంస్కృతిక మరియు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి. మీనాక్షి ఈరోజు న్యూఢిల్లీలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా బైక్ ఎక్స్‌పెడిషన్‌ను ప్రారంభించారు. భారతదేశం యొక్క ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిని ప్రోత్సహించడానికి పని చేసే సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు అమేజింగ్ నమస్తే ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

ఈ సందర్భంగా శ్రీమతి మీనాక్షి లేఖి మాట్లాడుతూ.. '' ఈశాన్యం అనేది ప్రదర్శించాల్సిన ఆంశం.. ప్రజలంతా ఒక్కటిగా ఉంటే భిన్నత్వంలో ఏకత్వం వెల్లివిరుస్తుంది. ఈ దేశంలో రాజ్యాంగం ద్వారా రక్షించబడిన 166 విభిన్న తెగలు మరియు సంప్రదాయాలతో ఎనిమిది రాష్ట్రాలు ఉన్నాయి. ఒకే ప్రజలు, ఒకే దేశం, వైవిధ్యాన్ని జరుపుకుంటామని శ్రీమతి లేఖి తెలిపారు. "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ దేశంలోని మంచిని మరియు మన ప్రజలు ఆరాధించేవన్నీ జరుపుకోవడానికి ఒక సందర్భం. ఈ వేడుకలన్నింటికీ ప్రపంచ గుర్తింపు కావాలి" అని సహాయ మంత్రి తెలిపారు.

ఆగ్నేయాసియాకు ఈశాన్యం గేట్ వే అని దీనిపై కృషి చేయాల్సి ఉందని శ్రీమతి లేఖి అన్నారు. వీటన్నింటిని ఒకచోట చేర్చినందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మరియు ఈ మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్న 75 మంది బైకర్లకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

నార్త్ ఈస్ట్ ఆన్ వీల్స్ (ఎన్ఈడబ్లు) ఎక్స్‌పెడిషన్' ఏప్రిల్ 8-16, 2022 మధ్య ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలకు గుర్తుగా షెడ్యూల్ చేయబడింది. ఈ సాహసయాత్రలో పాల్గొనే 75 మంది బైకర్లు దేశం నలుమూలల నుండి ఎంపిక చేయబడి 6 గ్రూపులను ఎంపిక చేశారు. ఈశాన్య ప్రాంతంలో సుమారు 9000 కి.మీ. సాగే ఈ యాత్ర ముఖ్యంగా దృష్టి సారించి పర్యాటక మంత్రిత్వ శాఖ యొక్క దేఖ

తాడేపల్లి గోశాలలో సంక్రాంతి సంబరాలు

పాల్గొన్న సీఎం జగన్ దంపతులు

భోగి వేడుకల్లో డ్యాన్స్ చేసిన అంబటి రాంబాబు

అమరావతి, జనవరి 14:భోగి వేడుకల్లో పాల్గొన్నారు వైఎస్ ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబటి రాంబాబు. ఈ సందర్భంగా సత్తెనపల్లిలో నిర్వహించిన భోగి వేడుకల్లో అంబటి డ్యాన్స్ చేసి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి, సంక్రాంతి పాటలకు అనుగుణంగా గిరిజన మహిళలతో ఉత్సాహంగా కాలు కదిపారు. భోగి పండుగ నాడు అందరి మధ్య సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందని అంబటి రాంబాబు తెలిపారు. దీనికి సంబందించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

టెర్రర్ గ్రూప్స్ పై మయన్మార్ ఆర్మీ స్పెషల్ ఆపరేషన్..

న్యూఢిల్లీ, జనవరి 14:ఇండియాలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న తీవ్రవాద గ్రూపులపై మయన్మార్ ఆర్మీ శుక్రవారం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీతో సహా మయన్మార్ గడ్డపై క్యాంపింగ్ చేస్తున్న ఉగ్రవాద గ్రూపుపై ఈ యాక్షన్ చేపట్టారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ గత ఏడాది జరిపిన ఆకస్మిక దాడిలో అస్సాం రైఫిల్స్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ విప్లవ్ త్రిపాఠి, అతని కుమారుడు, భార్య చనిపోయారు.

ఈ ఉగ్రవాద గ్రూపుల స్థావరాలు, వాటి కార్యకలాపాలపై ఇన్‌పుట్‌లు ఇస్తున్న ఇండియా ఏజెన్సీల సమన్వయంతో ఈ ఆపరేషన్ చేపడుతున్నారు. కాగా, ఈ ఆపరేషన్ల సందర్భంగా సరిహద్దులోని భారత భద్రతా బలగాలు కూడా అప్రమత్తం అయ్యాయి.

రైతులను ఆదుకోవడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే సీతక్క

భూపాలపల్లి, జనవరి 14: రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ములుగు శాసన సభ్యురాలు సీతక్క ధ్వజమెత్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామంలో శుక్రవారం అకాల వర్షానికి దెబ్బతిన్న మిర్చి పంటలను భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీతక్క సత్తన్న మాట్లాడుతూ? మండలంలో ఆత్మహత్య చేసుకున్న ఇద్దరు రైతుల గురించి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. టేకుమట్ల మండలంలో సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన రైతు రవీందర్ రావు మిర్చి తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అలాగే గుమ్మడవెల్లి గ్రామంలో దళిత రైతు పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

రైతులు చనిపోతుంటే ఇక్కడ టీఆర్ఎస్ నాయకులు రైతుబంధు సంబరాలు చేస్తున్నారని, రైతులు సంతోషంగా లేరన్నారు. అకాల వర్షాలతో మిర్చి పంటలు దెబ్బతిన్నాయని, కష్టపడి వరిపంట పండిస్తే సకాలంలో కొనక, రైతులను తరుగు పేరుతో కోత విధిస్తూ మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మకై, టీఆర్ఎస్ నాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. ఇది రైతు ప్రభుత్వం కాదు.. రాక్షస ప్రభుత్వమని, రైతుల రక్తం తాగే ప్రభుత్వమని అన్నారు. వందల ఎకరాలున్న నాయకులకు లక్షల్లో, కోట్లలో రైతుబంధు డబ్బులు పడితే, వాళ్ళు సంబరాలు చేసుకుంటూ ఈ రోజు రైతుల సంబరాలంటున్నారని విమర్శించారు. దీన్ని తెలంగాణ రైతాంగం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతు సంబరాలు బంద్ చేసి రైతుల వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి పరిశీలించి రైతులకు ఆత్మ స్థైర్యాన్ని, ధైర్యాన్ని కల్పించి, ప్రభుత్వం తరపున మిర్చి రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మాజీ సర్పంచులు పెరుమండ్ల లింగయ్య, రాజమౌళి, కృష్ణారెడ్డి, మండల నాయకులు నారాయణ రావు, బండి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి రాజుల రాజు, మధుకర్, విగ్నేష్, అనీల్, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, రైతులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యంతో మేల్కొని లక్ష్యం నెరవేరే వరకు విశ్రమించవద్దు అనేది యువత నూతన విధానంగా ఉండాలి .. శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, జనవరి 14:ఈ రోజు జరిగిన 25 వ జాతీయ యువజన ఉత్సవాలు 2022 ముగింపు సమావేశంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ తమిళిసై సౌందర్ రాజన్ కేంద్ర క్రీడలు యువజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ నిసిత్ ప్రమాణిక్, పుదుచ్చేరి విద్య, యువజన వ్యవహారాల మంత్రి శ్రీ ఎ. నమశ్శివాయ, యువజన వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీమతి. ఉషా శర్మ మరియు యువజన వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ నితీష్ కుమార్ మిశ్రా కూడా పాల్గొన్నారు.

ముగింపు సమావేశంలో ప్రసంగించిన శ్రీ అనురాగ్ ఠాకూర్ ఉత్సవాలను ప్రారంభించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుకు స్పందించిన లక్షలాది మంది యువతీ యువకులు దేశాన్ని 75వ స్వాతంత్ర్య సంవత్సరం నుంచి 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవం వరకు ముందుండి నడిపిస్తామని ప్రతిజ్ఞ తీసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సదస్సులో నిర్వహించిన సదస్సులు యువతకు స్ఫూర్తి ఇచ్చే విధంగా సాగాయని అన్నారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులు,మేధావులు సదస్సులో యువతకి స్ఫూర్తి కలిగించే విధంగా ప్రసంగించారని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీమతి తులసి గౌడ లాంటి వారు సదస్సులో పాల్గొన్నారని తెలిపారు. గతంలో ఇటువంటి స్ఫూర్తి దాతలకు తగిన గుర్తింపు గౌరవం లభించలేదని శ్రీ ఠాకూర్ అన్నారు. దేశాభివృద్ధికి వారు చేసిన సేవలకు ప్రస్తుతం గుర్తింపు, గౌరవం లభిస్తున్నాయని మంత్రి అన్నారు.

యువజన ఉత్సవాలు ఘనంగా, విజయవంతంగా జరిగాయని శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు. దేశం వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది ప్రశ్నలు సంధించి వాటిపై యువత అభిప్రాయాలు తెలుసుకున్నారని మంత్రి వివరించారు. దీనిని వివరించిన మంత్రి అరకు లోయలో సాగుతున్న కాఫీ సాగును ప్రస్తావించారు. యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు తోడ్పడతాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆత్మ నిర్భర్ భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. విజయం సాధించేందుకు ఉన్న అవకాశాలను యువత శోధించాలని మంత్రి సూచించారు. పేటీమ్ మరియు బైజుస్ వంటి అంకుర సంస్థలు సాధించిన విజయాలతో యువత స్ఫూర్తి పొందాలని ఆయన సూచించారు.

యువజన ఉత్సవాల్లో సాధించిన నైపుణ్యాలను యువత తమ రోజువారీ జీవనంలో అమలు చేసి ప్రయోజనం పొందాలని శ్రీ అనురాగ్ సింగ్ సూచించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా అవకాశాలను అన్వేషించాలన్న ప్రధానమంత్రి సూచనను యువత పాటించి ముందుకు సాగాలని మంత్రి అన్నారు. దీనికి ఉదాహరణ కోవిడ్ మహమ్మారి అని మంత్రి వ్యాఖ్యానించారు. మహమ్మారిని కేవలం ఎదురు దెబ్బగా మాత్రమే కాకుండా ఒక అవకాశంగా ప్రభుత్వం మలుచుకుని పనిచేసి ఆత్మ నిర్భర్ భారత్ సాధన కోసం ప్రయత్నించి విజయం సాధించిందని మంత్రి వివరించారు. పీపీఈ కిట్ల తయారీ, వ్యాక్సిన్ రంగాల్లో భారతదేశం స్వయం సమృద్ధి సాధించడం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. మన సామర్థ్యాలను గుర్తించి కలిసి పనిచేసినప్పుడు విజయం మన సొంతమవుతుందని మంత్రి వ్యాఖ్యానించారు. యువత తమకు నచ్చిన రంగాన్ని ఎంపిక చేసుకుని 25 సంవత్సరాల కాలంలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందను గుర్తు చేసుకున్న శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ "లేవండి, మేల్కొలపండి, లక్ష్యం చేరేవరకు విశ్రమించకండి "అన్న వివేకానంద సూచన యువతకు మార్గదర్శకం కావాలని అన్నారు.

జాతీయ యువజన ఉత్సవాలు 2022 పుదుచ్చేరి లో జరగడం పట్ల పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్ హర్షం వ్యక్తం చేశారు. మహమ్మారి రూపంలో ఎదురైన సవాళ్ళను ఎదిరించి యువతకు స్ఫూర్తి నింపాలన్న లక్ష్యంతో ఉత్సవాలు జరిగాయని అన్నారు. ఉత్సవాల ద్వారా యువతకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కలిగిందని అన్నారు. దేశాభివృద్ధిలో యువత పునాది రాయిగా ఉంటుందని డాక్టర్ తమిళిసై అన్నారు. పునాది పటిష్టంగా ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల విజయంలో యువత పాత్ర ఉందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఇండియా మిషన్ లాంటి పథకాలు సామాజిక విప్లవ సాధనకు ఉపకరిస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కిల్ ఇండియా కార్యక్రమం యువత నైపుణ్యాభివృద్ధికి దోహద పడుతుందని అన్నారు. 'పోటీ చేసి విజయం సాధించండి' అన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని యువత తమ ప్రతిభకు పదును పెట్టాలని ఆమె పిలుపు ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలు ఇచ్చేవారిలా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. యువజన ఉత్సవాలు యువతకు నూతన అవకాశాలను అందిస్తాయన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

శ్రీ నిసిత్ ప్రమాణిక్ ప్రసంగిస్తూ స్వామి వివేకానంద ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు. ఈ ఏడాది జరిగిన యువజన ఉత్సవాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయని అన్నారు. కోవిడ్ కారణంగా వీటిని వర్చువల్‌గా నిర్వహించాలని ఆఖరి క్షణంలో నిర్ణయించామని అన్నారు. ఉత్సవాలు ఘన విజయం సాధించాయని అన్నారు. యువత ఏదైనా నిర్ణయం తీసుకుంటే వారు ఖచ్చితంగా విజయం సాధిస్తారని ఉత్సవాలు రుజువు చేశాయని మంత్రి అన్నారు. దేశ చరిత్ర, సంస్కృతి లను విస్మరించకుండా యువత సాంకేతిక పరిజ్ఞానం అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ నవ భారత నిర్మాణానికి సహకరించాలని శ్రీ ప్రమాణిక్ పిలుపునిచ్చారు.

వర్చువల్ విధానంలో జరిగిన జాతీయ యువజన ఉత్సవాలు 2022ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 జనవరి 12వ తేదీన ప్రారంభించారు. పుదుచ్చేరి ప్రభుత్వ సహకారంతో వీటిని నిర్వహించడం జరిగింది. కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలోవర్చువల్‌గా జరిగిన ఈ ఉత్సవాలు యువతకి కొత్త అనుభూతిని అందించాయి. భారతదేశంలోని వివిధ మారుమూల ప్రాంతాల నుంచి లాగిన్ అయిన యువత ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నవ భారతాన్ని నిర్మించేందుకు మరియు యువశక్తిని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతోఈ రెండు రోజుల ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. పర్యావరణం మరియు వాతావరణ మార్పు నాయకత్వం, సాంకేతిక, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత, స్వదేశీ మరియు ప్రాచీన జ్ఞానం మరియు జాతీయ పాత్ర, దేశాభివృద్ధి, స్వదేశీ మేధావులు వంటి సమకాలీన అంశాలపై సదస్సులు జరిగాయి.

సదస్సులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. పర్యావరణవేత్త హన్స్ దలాల్, రణదీప్ హుడా, స్వామి వివేకానంద జీవిత చరిత్ర రాసిన సంజీవ్ సన్యాల్ మరియు హిందోల్ సేన్‌గుప్తా వంటి చరిత్రకారులు, వ్యవసాయవేత్త గా మారిన ఆర్థిక నిపుణులు శ్రీ మనోజ్ కుమార్, పేటీమ్ సీఈఓ విజయ్ శేఖర్ శర్మ మరియు బ్రాండ్ న్యూ ఇండియా సిద్ధాంతాలు మరియు ప్రాథమిక సూత్రాలను వేద జ్ఞానం ద్వారా అందిస్తున్న శ్రీ దుష్యంత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వలసకార్మికులకు సంబంధించి సన్నద్ధతను సమీక్షించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 14:ప్రస్తుతం దేశంలో ఒమిక్రాన్ వేరియంట్ కారణంగా నెలకొన్న కోవిడ్ మహమ్మారి పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ సునీల్ బర్త్‌వాల్ 12-01-2022న వీడియో కాన్ఫరెన్సు ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సమన్వయ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సన్నద్ధత కు సంబంధించిన సాధారణ అంశాలు, ప్రత్యేకించి వలస కార్మికుల కు సంబంధించిన అంశాలను చర్చించారు.

అదనపు చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిల్ సెక్రటరీలు, రాష్ట్రాల కార్మిక విభాగాల కార్యదర్శులు, అన్ని రాష్ట్రాల , కేంద్రపాలిత ప్రాంతాల కార్మిక కమిషనర్లు, రైల్వే మంత్రిత్వశాఖ అధికారులు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కోవిడ్ కేసులు పెరుగుతున్న కొన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో, కొన్ని చోట్ల రాత్రి కర్ఫ్యూలు, వారాంతపు కర్ఫ్యూలు మినహా నిర్మాణ పనులపై ఆంక్షలు కానీ, వ్యాపార కార్యకలాపాలపై న ఆంక్షలు లేదా, షాపులు నడపడం, పారిశ్రామిక కార్యకలాపాల వంటి వాటిపై ఆంక్షలు ఏవీ లేవని రాష్ట్రప్రభుత్వాలు తెలిపాయి. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, ప్రభుత్వాలు పరిమిత స్థాయిలో ఆంక్షలు విధించినందువల్ల వలస కార్మికులు అసాధారణంగా ఒక చోటనుంచి మరో చోటికి తరలిపోతున్నట్టు సమాచారం ఏదీ లేదని తెలిపారు. వలసకార్మికులు పెద్ద ఎత్తున తమ స్వరాష్ట్రాలకు తరలివెళుతున్నట్టు వచ్చిన కొన్ని మీడియా వార్తలు అవాస్తవమైనవి. ఇలాంటి వార్తలు పాత ఫోటోల ఆధారంగా చేసిన రిపోర్టింగ్ గా కూడా గమనించడం జరిగింది. సమీక్ష జరుగుతున్న రోజు వరకు చూసినపుడు , కొన్ని ప్రాంతాలలో 50 శాతం ఆంక్షలు మినహా వ్యాపార కార్యకలాపాలు మామూలుగా సాగుతున్నాయి.

దేశంలో పరిస్థితులను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు జాగ్రత్తగా గమనిస్తున్నాయి. అలాగే పరిస్థితులను బట్టి తగిన చర్యలు తీసుకునేందుకు పూర్తి సన్నద్ధతతో ఉన్నాయి. కొన్నిరాష్ట్రప్రభుత్వాలు అవసరమైన కార్మికులకు డ్రై రేషన్‌ను పంపిణీచేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించాయి. కొన్నిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు ఆర్థిక సహాయం అందించేందుకు భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మికుల (బి.ఓ.సి.డబ్ల్యు) సెస్ ఫండ్, సామాజిక భద్రతా ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేశాయి. రైల్వేలు ప్రస్తుత పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నాయి. ముఖ్యంగా ముంబాయి, ఢిల్లీ, చెన్నై, కోల్ కతా, బెంగళూరు, సికింద్రాబాద్ స్టేషన్ లలో పరిస్థితిని గమనిస్తున్నాయి. ఒక వేళ అవసరమైతే ప్రత్యేక రైళ్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. స్థానిక రైల్వే అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ పరిస్థితిని జాగ్రత్తగా గమనించాల్సిందిగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించడం జరిగింది.

నిర్మాణ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, ఆయా సంస్థల కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగలేదని అవి కొనసాగుతున్నాయని కార్మిక కమిషనర్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం కార్మికులు పెద్ద ఎత్తున తరలిపోతున్న పరిస్థితి లేదని, ప్రత్యేకించి వలస కార్మికులు తిరిగి తమ స్వరాష్ట్రాలకు వెళుతున్న పరిస్థితిలేదని వారు తెలిపారు. వలస కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వాలు పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నాయి. కార్మికులకు ఎలాంటి కష్టం కలగకుండా చూసేందుకు సిద్ధంగా ఉన్నాయి. అవసరైతే, వలస కార్మికుల పరిస్థితిని ఎదుర్కొనేందుకు కార్మికులను సరఫరా చేసే రాష్ట్రాలు, కార్మికులను అందుకుంటున్న రాష్ట్రాలు సమన్వయంతో పనిచేసి అవసరమైతే వలస కార్మికుల సమన్వయను పరిష్కరించేందకు కృషి చేయాల్సిందిగా ఇరు రాష్ట్రాలను కోరడం జరిగింది.

మరో వైపు 21 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులు తమ పేర్లను శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకున్నట్టు తెలిపారు. వలస కార్మికుల రికార్డును నిర్వహించడానికి , ఇ-శ్రమ్ పోర్టల్‌లో ఇంకా నమోదు చేసుకోని మిగిలిన కార్మికులందరినీ నమోదు చేయించడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలను కోరారు. అలాగే ఈ- శ్రమ్ పోర్టల్ లో ఇంకా తమ పేర్లు నమోదు చేయించుకోని వారిని నమోదు చేయించుకునేట్టు చూడాలన్నారు. దీనివల్ల రాష్ట్రప్రభుత్వాలు ఆర్థిక , తదితర సహాయాన్ని తగిన సమయంలో అందించేందుకు ఇది వీలు కల్పించనుంది..

కేంద్ర చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయం, దేశవ్యాప్తంగా 21 పరిశీలక కేంద్రాలను యాక్టివేట్ చేసింది.

రాష్ట్రాలు ఇందుకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేశాయి. ఒక దేశం, ఒక రేషన్‌కార్డు కింద రేషన్ తీసుకోవడానికి సంబంధించి అసాధారణ హెచ్చుతగ్గుదలలు ఏవీ లేవు. అలాగే తిరిగివచ్చిన వలస కూలీలకు సంబంధించి అలాంటి వారు, ఎవరైనా ఉంటే రికార్డులు జాగ్రత్త చేయాల్సిందిగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరారు. వలసలపై పుకార్లు వ్యాపింప చేసేవారిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిందిగా రాష్ట్రాలను కోరారు.. ఇలాంటి పుకార్లను ఎదుర్కొనేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. భద్రత, రక్షణ, జీవనోపాధి కి సంబంధించి వలస కార్మికులకు భరోసా కలిగించాలని రాష్ట్రాలకు సూచించారు.

"మధ్యప్రదేశ్ నుండి స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపుకు నోచుకోని వీరులు" అనే అంశంపై ప్రదర్శనను దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించిన శ్రీ అరుణ్ గోయెల్

న్యూఢిల్లీ, జనవరి 14:కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎం.హెచ్.ఐ) ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సి.పి.ఎస్.ఈ), భోపాల్ లోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ - బి.హెచ్.ఈ.ఎల్., 2022 జనవరి 10 నుండి 16వ తేదీ వరకు "ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్"ను జరుపుకుంటోంది. ''ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్'' వేడుకల్లో భాగంగా, భోపాల్ లోని బి.హెచ్.ఈ.ఎల్. ''స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపుకు నోచుకోని వీరులు'' అనే శీర్షికతో ఒక ఎగ్జిబిషన్ను ప్రారంభించడంతో పాటు; సంరచ్నా పోర్టల్ లో "ఐడియా జనరేషన్ ఛాలెంజ్" పై ప్రదర్శనను దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఎం.హెచ్.ఐ. కార్యదర్శి, శ్రీ అరుణ్ గోయెల్, ఢిల్లీ నుండి దృశ్య మాధ్యమం ద్వారా పాల్గొన్నారు. ఇంకా, డా. నలిన్ సింఘాల్, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్; ఫంక్షనల్ డైరెక్టర్ తో పాటు, బి.హెచ్.ఈ.ఎల్. యూనిట్ల కు చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు; జనరల్ మేనేజర్లు; ఇతర సీనియర్ అధికారులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దృశ్య మాధ్యమం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భోపాల్ లోని బి.హెచ్.ఈ.ఎల్. జనరల్ మేనేజర్ మరియు అధిపతి శ్రీ సుశీల్ కుమార్ బవేజా ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం, బీ.హెచ్.ఈ.ఎల్. గీతాన్ని ఆలపించారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మరియు ఏ.కె.ఏ.ఎం. పై భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే సందేశాన్ని ఏ.జి.ఎం(హెచ్.ఆర్) శ్రీ బినోయ్ కుమార్ చదివారు.

ఆ తర్వాత "స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపుకు నోచుకోని వీరులు" అనే శీర్షికతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను, శ్రీ అరుణ్ గోయెల్ మధ్యప్రదేశ్ నుండి దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. అనంతరం - స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపుకు నోచుకోని వీరులు - తాంతియా భిల్; అవంతీబాయి లోధి; సదాద్ ఖాన్; ఝుల్కారీ బాయి; భగీరథ్ సిలావత్; రాజా శంకర్ షా; భీమా నాయక్; కువార్ రఘునాథ్ షా; శ్రీమతి సహోదర బాయి రాయ్; రాజా భక్తవర్ సింగ్ ల జీవిత విశేషాల గురించి సంక్షిప్తంగా వ్యాఖ్యానంతో పాటు స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపుకు నోచుకోని వీరుల చిత్రాలతో ప్రగతి దీర్ఘ (ప్రగతి గ్యాలరీ) వద్ద ఏర్పాటు చేసిన గ్యాలరీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఉంచిన బి.హెచ్.ఈ.ఎల్. సంస్థ లో అంతర్గత సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వివిధ భారీ పారిశ్రామిక ఉత్పత్తుల ప్రతిరూపాలు లేదా నమూనాల గురించి ఏ.జి.ఎం.(హెచ్.ఆర్.డి) శ్రీ అమితాబ్ దూబే; సీనియర్ ఇంజనీర్ (హెచ్.ఆర్.డి) శ్రీ అరవింద్ తివారీ; వివరించారు. "ఐడియా జనరేషన్ ఛాలెంజ్'' అనే అంశంపై కార్పోరేట్ స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ గ్రూప్ ఏర్పాటు చేసిన ప్రెజెంటేషన్ అనంతరం కార్యక్రమం ముగిసింది.

భారతదేశం 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవ వేడుకలను జరుపుకుంటోంది. "ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్" అనేది 75 సంవత్సరాల ప్రగతిశీల భారతదేశం మరియు దాని ప్రజలు, సంస్కృతి, విజయాల అద్భుతమైన చరిత్ర ను జరుపుకోవడానికి, స్మరించుకోవడానికి భారత ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం. భారతదేశాన్ని దాని పరిణామ ప్రయాణంలో ఇంత దూరం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించడం తో పాటు, భారతదేశం 2.0 ని సక్రియం చేయాలనే గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశయాన్ని సాకారం చేయగల శక్తి, సామర్థ్యాలను కూడా కలిగి ఉన్న, ఆత్మ నిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రోత్సహిస్తున్న భారతదేశ ప్రజలకు ఈ మహోత్సవం అంకితం చేయబడింది.

ఫ్రెంచి తెలుగు మహా నిఘంటువు తేవాలి

హైదరాబాద్: ఫ్రెంచి, తెలుగు మహా నిఘంటువు ప్రచురణకు తెలంగాణ సాహిత్య అకాడమి సిద్ధంగా ఉందని సుమారు 1500 పేజీలతో వెలువడనున్న ఈ గ్రంథానికి తెలంగాణ సాహిత్య అకాడమి సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తుందని చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. రవీంద్రభారతిలో ప్రొఫెసర్ డానియల్ నెజాక్స్ జూలూరుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వందల ఏళ్లుగా తెలుగు భాష, సంస్కృతులతో అనుబంధం కలిగి ఉన్న పారిస్ లో తెలుగు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలపైన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఫ్రెంచ్ రచయిత, తెలుగు అధ్యయనవేత్త ప్రొఫెసర్ డానియల్ నెజాక్స్ తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీశంకర్‌ను కోరారు.

మూడున్నర దశాబ్దాలకు పైగా తెలుగు భాషతో, తెలుగు ప్రజలతో అనుబంధం కలిగి ఉన్న తాను పారిస్‌లో తెలుగు పైన ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని భావిస్తున్నట్లు చెప్పారు. అది తన జీవితకాల కోరిక అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ పారిస్‌లో తెలుగు భాష, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన సంతోషదాయకమని, ముఖ్యమంత్రి కేసీఆర్, క్రీడా సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లతో మాట్లాడిన తరువాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలుగు ? ఫ్రెంచి మహా నిఘంటు కోసం దానియల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు.

50 అడుగుల సీఎం కేసీఆర్ ముఖ చిత్రంను తిలకించిన ఎమ్మెల్యే

రంగారెడ్డి, జనవరి 14: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ న

ఎమ్మెస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు నగర కాంగ్రెస్ వినతి

కరీంనగర్ జనవరి 14 (నేటినిజం ప్రతినిధి): నగరంలో ఏదైనా కూడలిలో దివంగత మాజీ మంత్రి..కాంగ్రెస్ కుర వృద్ధుడు ఎమ్మెస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెస్సార్ మూడుసార్లు కరీంనగర్ ఎంపీగా, కరీంనగర్ ఎమ్మెల్యే గా..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రి గా..పిసిసి అధ్యక్షుడిగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నో ఉన్నతమైన పదవులు విజయవంతం గా నిర్వర్తించి వన్నె తెచ్చారని, కరీంనగర్ అభివృద్ధి కోసం ఎమ్మెస్సార్ అమోఘమైన కృషి చేశారని వినతిపత్రం లో పేర్కొన్నారు. మున్సిపల్ పరంగా ఏదైనా చౌరస్తాలో ఎమ్మెస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోమటిరెడ్డి కోరారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

రాజన్న సిరిసిల్ల, జనవరి 14:(నేటినిజం ప్రతినిధి): గ్రామీణ యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలని సర్పంచి న్యాత విజయ జార్జి అన్నారు. చందుర్తి మండలం బండ పల్లి గ్రామంలో నిరుద్యోగ యువకులు న్యాత సుమన్. న్యాత మజన్ నెల నెలకొల్పిన టిఫిన్ సెంటర్. రెస్టారెంట్ ను సర్పంచి విజయ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగం లేదన్న భావన లేకుండా యువత స్వయం ఉపాధికి అవకాశాలను వెతుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం.నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి. కొండ బాలకృష్ణ గౌడ్. బుర్ర శ్రీనివాస్ గౌడ్. సంటి సుజీవన్.బింగి స్వామి.కరుణాకర్ రెడ్డి.మస్కుట్ రాజయ్య. గోగుల బాబు తదితరులు పాల్గొన్నారు,

జిల్లాలో ఘనంగా భోగి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 14:(నేటినిజం ప్రతినిధి):భోగి పండగా వేడుకలను శుక్రవారం జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ భోగి వేడుకల సందర్భంగా మహిళలు స్నానాలు ఆచరించి తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించారు. రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు జిల్లాలోని వేములవాడ బోయిన్ పల్లి ,చందుర్తి ,కోనరావుపేట మండల కేంద్రాలు, గ్రామాలలో దారిపొడవునా ముగ్గులు వేసి రంగురంగులు వేయడంతో వీధులన్నీ పండుగ శోభను సంతరించుకుంది. సంప్రదాయంగా భోగి మంటలు కాల్చారు. భోగి వేడుక సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే , , చైర్ పర్సన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సోషల్ మీడియా వేదికగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఎమ్మెల్యే శుభాకాంక్షలు

భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ ప్రజలందరికి ఎమ్మెల్యే రమేశ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.పంట పెట్టుబడి రైతు బంధుతో తెలంగాణలోని ప్రతి ఇంట్లో సంక్రాంతి పండుగ అని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజయవంతంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, నీటి తీరువా రద్దు, రైతు బంధు, బీమా, రుణ మాఫీ వంటి పథకాల అమలుతో తెలంగాణ కు నిజమైన సంక్రాంతి వచ్చిందన్నారు. భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ బిడ్డలందరికి తన పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాప్రతినిధులు

వేములవాడ పట్టణంలో చిన్నారులు నిర్వహించిన ముగ్గుల, గాలి పటాల వేడుకల్లో మున్సిపల్ చైర్ రామతీర్థపు మాధవిరాజు, అర్బన్ ఎంపి బూర వజ్రమ్మ బాబు ,వైస్ చైర్మన్ మధు రాజేందర్, కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ,, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు కొండ దేవయ్య టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్రెడ్డి ,అధ్య గోలి ఫౌండేషన్ ఫౌండర్ గొలి మోహన్ , టఆర్ కె ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట రామ్ కుమార్ , టీఆర్ఎస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, సాగర వెంకటస్వామి కౌన్సిలర్లు,సర్పంచ్ లు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు .

రాజకీయాలకి పూర్తిగా దూరం - మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్, జనవరి 14:రాజకీయాలకు తాను దూరమని హీరో మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. వైసీపీ నాకు రాజ్యసభ ఆఫర్ చేసిందనేది అవాస్తవమని చెప్పారు. నేను అలాంటి ఆఫర్లు కోరుకోనని స్పష్టం చేశారు. రాజకీయాలకు తాను దూరమని చిరంజీవి మరోసారి క్లారిటీ ఇచ్చారు. పదవులు ఆశించే వ్యక్తిని కాదన్నారు చిరంజీవి. రాజ్యసభ సీటు అనే మాట కేవలం ప్రచారమని తెలిపారు. అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. కాగా నిన్న ఏపీ సీఎం జగన్ ను టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాను సినిమా టికెట్ల అంశంపై సీఎంతో చర్చించానని స్వయంగా చిరంజీవి వెల్లడించారు.అయితే, చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తున్నారంటూ ప్రచారం మొదలైంది. దీనిపై చిరంజీవి స్పందించారు. తాను రాజకీయాలకు పూర్తిగా దూరమయ్యానని స్పష్టం చేశారు. కాగా, చిరంజీవి ఈ సాయంత్రం మళ్లీ ఏపీకి రానున్నారు. సాయంత్రం 5 గంటలకు కుటుంబ సమేతంగా గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. దోకిపర్రులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే గోదాదేవి కల్యాణోత్సవానికి చిరంజీవి కుటుంబం హాజరయింది. కాగా ఎయిర్ పోర్ట్ లో రాజకీయాలపై స్పందించారు మెగాస్టార్.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టి ఎ)చర్చలు ప్రారంభించిన భారత్, బ్రిటన్ (యు కె)

న్యూఢిల్లీ, జనవరి 14:వాణిజ్య, పరిశ్రమల, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ,ప్రజా పంపిణీ, టెక్స్టైల్ శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ రోజు న్యూఢిల్లీలో బ్రిటన్ అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి అన్నే-మేరీ ట్రెవెల్యాన్ తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలను ప్రారంభించారు. 2021 మేలో ఇరు దేశాల

ప్రధాన మంత్రులు శ్రీ నరేంద్ర మోదీ, శ్రీ బోరిస్ జాన్సన్ నిర్దేశించిన 2030 నాటికి భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని ఈ ఎఫ్ టిఎ సాధ్యం చేయగలదని భావిస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, భారత దేశం , బ్రిటన్ రెండూ పంచుకున్న చరిత్ర , సుసంపన్నమైన సంస్కృతి పై నిర్మితమైన భాగస్వామ్యంతో కూడిన బలమైన ప్రజాస్వామ్య దేశాలని అన్నారు. యుకె లోని విభిన్న భారతీయ

పెంచగలవని ఆశిస్తున్నట్లు శ్రీ గోయల్ తెలిపారు. భారత దేశం లోని 56 మెరైన్ యూనిట్ల గుర్తింపు ద్వారా మెరైన్ ఉత్పత్తుల ఎగుమతిలో కూడా భారత దేశం భారీ వృద్ధిని నమోదు చేయనుందని కూడా ఆయన తెలిపారు.

ఫార్మాపై మ్యూచువల్ రికగ్నిషన్ అగ్రిమెంట్స్ (ఎంఆర్ఏలు) అదనపు మార్కెట్ యాక్సెస్ ను అందించగలవని మంత్రి తెలిపారు. ఆయుష్ , ఆడియో విజువల్ సర్వీసులు సహా ఐటి/ఐటిఈఎస్, నర్సింగ్, ఎడ్యుకేషన్, హెల్త్ కేర్ వంటి సర్వీస్ సెక్టార్ లలో ఎగుమతులను పెంచడానికి గొప్ప అవకాశాలు ఉన్నాయని తెలిపారు. భారత దేశం తన ప్రజల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లను కూడా కోరుతుందని మంత్రి తెలిపారు.

ఎఫ్ టిఎ ను ఆవిష్కరించిన తరువాత వాణిజ్య ఒప్పందం పరిధి, విస్తరణ పై రెండు దేశాలు పరస్పరం చురుకుగా, క్రమం తప్పకుండా చర్చలు జరుపు తాయని మంత్రి హామీ ఇచ్చారు. వస్తువులు , సేవలలో గణనీయమైన ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణంతో యుకె భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వామి గా ఉందని చెబుతూ శ్రీ గోయల్, పర్యాటకం, టెక్, స్టార్టప్ లు, విద్య, వాతావరణ మార్పు మొదలైన రంగాలలో సహకారం విస్తరించిందని ఇంకా విస్తృత శ్రేణి రంగాలలో సమతుల్య రాయితీలు ,మార్కెట్ యాక్సెస్ ప్యాకేజీతో పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం కోసం రెండు దేశాలు ఎదురు చూస్తున్నాయని చెప్పారు

మార్కెట్ యాక్సెస్ సమస్యలను పరిష్కరించడం ,వాణిజ్య ఆంక్షలను తొలగించడం ద్వారా సెక్టోరల్ సహకారాన్ని పెంచాలని పిలుపునిచ్చిన శ్రీ గోయల్, ఇది రెండు దేశాలలో ప్రత్యక్ష ,పరోక్ష ఉపాధిని సృష్టించడానికి సహాయపడుతుందని అన్నారు.

విలువ గొలుసులను సమీకృతం చేయడంలో భారతదేశం-యుకె ఎఫ్ టిఎ కూడా దోహదపడుతుందని, సరఫరా గొలుసుల స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి పరస్పర ప్రయత్నాలను పెంచడానికి సహాయపడుతుందని మంత్రి అన్నారు. 2022 ప్రారంభంలో ఎఫ్ టిఎ సంప్రదింపులను ప్రారంభించాలని ఉభయ దేశాల నేతలు నిర్ణయించారని గుర్తు చేసిన శ్రీ గోయల్, ఈ రోజు ఎఫ్ టి ఎ సంప్రదింపులను ప్రారంభించ డాన్ని ప్ర క టించడానికి సకాలంలో చ ర్చ లు విజయవంతంగా ముగిసినందుకు త న సంతోషాన్ని వ్య క్తం చేశారు.

రెండు దేశాలలో వ్యాపారాలకు ప్రయోజనం చేకూర్చడానికి శీఘ్ర లాభాలను అందించడానికి మధ్యంతర ఒప్పందం అవకాశాన్ని ఎఫ్ టి ఎ చర్చల సమయంలో అన్వేషించడానికి కూడా అంగీకరించినట్లు మంత్రి తెలియజేశారు, రెండు దేశాలలోచిన్న , మధ్య తరహా, సూక్ష్మ సంస్థలకు ప్రయోజనం కల్పించడం కోసం సమగ్రమైన, సమతుల్య మైన, సక్రమమైన, సమానమైన ఎఫ్ టి ఎ ను అందించడం తమ ఉద్దేశమని పీయూష్ గోయేల్ చెప్పారు.

సంక్రాంతి సంబరాల్లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, జనవరి 14:: సంక్రాంతి పండగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆయన నివాసంలో సంబరాలు జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గంగి రెద్దు విన్యాసాలను తిలకించారు. రాష్ట్ర ప్రజ లందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు. తెలంగాణలో రైతు బంధు ద్వారా ప్రభుత్వం ఇప్పటి వరకూ 50వేల కో?ట్ల నిధులను విడుదల చేసిందని అన్నారు. రైతులు సంక్రాంతిని రైతుబంధు సంబురా లుగా నిర్వహించుకుంటున్నారని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి వుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ చేయూతతో రైతు పండగను ఘనంగా నిర్వహించు కుంట న్నారని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలు ఎంతో సంతోషంగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

బాపూ డైరీని ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జనవరి 14:గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల ఆధ్వర్యంలో రూపొందించిన 2022 నూతన సంవత్సర బాపూ డైరీని మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రగతిభవన్‌లో గురువారం ఆవిష్కరించారు. అనంతరం గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ వడ్ల సుబ్రమణ్యం మాట్లాడుతూ... తమ డైరీలో ఐక్యరాజ్య సమితి సూచించిన 17 స్థిర అభివృద్ధి లక్ష్యాలను పొందుపరిచినట్లు వెల్లడించారు.

గాంధీజీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న సంస్థ ప్రతినిధుల కృషిని మంత్రి కేటీఆర్ అభినందించినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని గోశాలలో నిర్వహిస్తున్న రామచంద్ర ప్రకృతి ఆశ్రమానికి హాజరు కావాలని మంత్రి కేటీఆర్‌ను కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి, ఆశ్రమానికి వస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల కార్యదర్శి డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డిగ్రీ కళాశాల సంఘం అధ్యక్షుడు ఎస్.వి.సి.ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

దళితుడి ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేసిన యోగి..

ఉత్తర ప్రదేశ్, జనవరి 14: ఉత్తర ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. ఇద్దరు మంత్రులు, ఏడుగురు ఎమ్మెల్యేలు, ఐదుగురు మాజీ ఎమ్మెల్యేలు బీజేపీకి రాజీనామాచేసి సమాజ్ వాదీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారంతా బీజేపీ అంటే సామాన్యుల పార్టీ కాదని, దళితులు, పేదలను అస్సలు పట్టించుకోలేదని ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం యూపీ సీఎం యోగి గోరఖ్‌పూర్‌లోని దళితుల ఇంటిలో భోజనం చేశారు.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఈ వారంలోనే దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు (మిత్రపక్షాల అప్నా దళ్ నుంచి 11వ వంతు) రాజీనామా చేయడంతో బీజేపీ, యూపీ ప్రభుత్వంపై చాలా విమర్శలు వచ్చాయి. సమాజ్‌వాదీ పార్టీ పాలనలో యూపీలో న్యాయం అనేది అందరికీ సమానంగా జరిగిందని విమర్శలు వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ లో వెనుకబడిన తరగతుల సమస్యలపై యోగి ఆదిత్యనాథ్ పరిపాలన "చెవిటి" వాడి ముందు శంఖం ఊదిన చందంగా మారిందని ఈ మధ్య బీజేపీ నుంచి బయటికి వచ్చిన ఓబీసీ లీడర్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో "బీజేపీ అంటే సామాజిక సామరస్యంతో ఉంటుంది. ఈరోజు గోరఖ్‌పూర్‌లోని జుంగియాలో ఉన్న అమృత్ లాల్ భారతీజీ ఇంట్లో ఖిచ్డీ తినే అదృష్టం నాకు కలిగింది. చాలా ధన్యవాదాలు భారతీజీ!" అని ముఖ్యమంత్రి యోగి తన ట్విట్టర్ లో పోస్టు చేశారు.

అయితే.. యోగీ మధ్యాహ్న భోజనం వీడియోలను చాలా మంది షేర్ చేస్తూ కామెంట్ చేస్తున్నారు. నీలిరంగు చాపపై కాళ్లకు అడ్డంగా కూర్చున్న యోగీ..దళితుడు అయిన భారతి అతని వైపు భయంగా చూస్తూ, యోగీకి ఎడమవైపు కొన్ని అడుగుల దూరంలో కూర్చుని ఉన్నారు.. అని కామెంట్స్ చేస్తున్నారు.

కాగా, మధ్యాహ్న భోజనం తర్వాత ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ సమాజ్ వాదీ లీడర్ అఖిలేష్ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకుని అప్పట్లో జరిగిన ఇండ్ల నిర్మాణం అవకతవకలపై విరుచుకుపడ్డారు. అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేవలం 18,000 ఇళ్లు మాత్రమే ఇచ్చారని, అయితే బీజేపీ 45 లక్షల ఇళ్లు ఇచ్చిందని యోగి విమర్శలను తిప్పికొట్టారు..

సమాజ్‌వాదీ పార్టీలో చేరిన యూపీ బీజేపీ మాజీ మంత్రులు

లక్నో, జనవరి 14:: యూపీ మాజీ మంత్రులు స్వామి ప్రసాద్ మౌర్య, ధరమ్ సింగ్ సైనీ నేడు అఖిలేశ్ యాదవ్ సమక్షంలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పీ)లో చేరారు. వీరితోపాటు సిట్టింగ్ ఎమ్మెల్యేలు భగవతి సాగర్, వినయ్ శాక్య, రోషన్ లాల్ వర్మ, ముకేశ్ వర్మ, బ్రజేశ్ కుమార్ ప్రజాపతి కూడా ఎస్‌పీ తీర్థం పుచ్చుకున్నారు.

అలాగే, అప్నాదళ్ ఎమ్మెల్యే చౌదరి అమర్ సింగ్, బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే నీరజ్ కుశావహ మౌర్య, బీజేజీ మాజీ ఎమ్మెల్సీ హర్పల్ సైనీ, బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే బలరామ్ సైనీ, బీజేపీ మాజీ ఎమ్మెల్యే రాజేంద్ర ప్రతాప్ సింగ్, మాజీ సహాయమంత్రి విద్రోహి మౌర్య, మాజీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పదమ్ సింగ్, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బన్సీ సింగ్ పహాడియా ఎస్‌పీలో చేరారు.

వచ్చే నెలలో యూపీ సహా ఐదు రాష్ట్రాల్లో పలు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల కమిషన్ ఇలా షెడ్యూలు ప్రకటించిందో, లేదో యూపీలోని అధికార బీజేపీ ప్రభుత్వానికి భారీ షాక్ తగిలింది. ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ భావ సారూప్యత కలిగిన చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని బరిలోకి దిగుతోంది.

3డీ రూపంలో అయోధ్య రామమందిరం - వీడియో రిలీజ్

న్యూఢిల్లీ, జనవరి 14:రామ మందిర నిర్మాణం వీడియోని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ రిలీజ్ చేసింది. ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్న తీరు, ఆలయంలో పలు ప్రదేశాలు, ఆలయానికి దారితీసే రహదారి మార్గంలాంటి అంశాలను ఈ వీడియోలో చూపించారు. కాగా ఈ వీడియో నిడివి ఐదు నిమిషాలు ఉంది. కాగా ఈ వీడియోని 3డీ యానిమేషన్ విధానంలో రూపొందించారు. 2020 ఆగస్టు 5న ప్రధాని నరేంద్ర మోదీ రామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2023 డిసెంబరు నుంచి భక్తుల సందర్శనకు అనుమతి ఇవ్వనున్నారు.అయోధ్యలో రామ జన్మభూమి ప్రదేశంలో రామ మందిరం నిర్మాణం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.

అఫ్గాన్‌లో ఆకలి కేకలు.. కిడ్నీలు అమ్ముకుంటున్న ప్రజలు

ఆఫ్గనిస్తాన్, జనవరి 14:తాలిబన్లు పాలనలో ఆఫ్గనిస్తాన్‌లో అత్యంత దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు ఆకలితో అల్లాడుతున్నారు. పొట్ట కూటి కోసం కిడ్నీలు అమ్ముకోవడానికి కూడా సిద్ధమవుతున్నారు. ప్రపంచ దేశాలేవీ తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించేందుకు సుముఖంగా లేకపోవడం? అంతర్జాతీయ సంస్థల నుంచి అందాల్సిన నిధులు నిలిచిపోవడంతో ఆఫ్గన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చితికిపోయింది.

గతేడాది ఆగస్టులో ఆఫ్గనిస్తాన్ ను తాలిబన్లు హస్తగతం చేసుకున్నారు. అనంతరం దేశంలో ఇస్లామిక్ ఎమిరేట్ ఆఫ్ ఆఫ్గనిస్తాన్ ప్రభుత్వాన్ని స్థాపించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇప్పటివరకూ ఆఫ్గన్ ఆర్థిక వ్యవస్థ నానాటికీ దిగజారుతూ వస్తోంది. ఉద్యోగ, ఉపాధి లేక, తినడానికి తిండి లేక ప్రజలు అలమటిస్తున్నారు. దేశంలో పేదరికం అంతకంతకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలు ఇళ్లల్లో ఉన్న వస్తువులు అమ్ముకుని.. ఆ డబ్బులతో పొట్ట నింపుకుంటున్నారు. చాలామంది పేదలు కిడ్నీలు అమ్ముకుని.. ఆ డబ్బుతో కుటుంబాలను పోషిస్తున్న పరిస్థితి నెలకొంది.

ఆఫ్గన్‌కి చెందిన యూరాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. గతేడాది తాను 85 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషన్లు చేసినట్లు చెప్పారు. ఆఫ్గన్‌లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు దాదాపు రూ.6లక్షలు వరకు ఖర్చు అవుతున్నట్లు తెలిపారు. ఇందులో కిడ్నీ ఖరీదు రూ.1.60 లక్షల వరకు ఉంటున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ పోషణ కోసం చాలామంది పేదలు కిడ్నీలను అమ్ముకుంటున్నారని? కానీ దాని కారణంగా దీర్ఘకాలంలో తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

ముగ్గురు మంత్రులు బీజేపీకి పెద్ద విషయం కాదు: కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 14: ముగ్గురు మంత్రులు రాజీనామా చేస్తే భారతీయ జనతా పార్టీకి జరిగే నష్టమేం లేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి కేబినెట్‌లోని ముగ్గురు మంత్రులు సహా నలుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి రాజీనామా చేశారు. వీరిలో ఇద్దరు మంత్రులు సహా నలుగురు ఎమ్మెల్యేలు శుక్రవారం అఖిలేష్ యాదవ్ సమక్షంలో సమాజ్‌వాదీ పార్టీలో చేరారు. అయితే ఇది అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావాన్ని చూపుతుందని రాజకీయ విశ్లేషణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమ పార్టీపై వచ్చే విమర్శలను తిప్పికొట్టేందుకు బీజేపీ నేతలు సిద్ధమయ్యారు.

"భారతీయ జనతా పార్టీకి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుంచి మా పార్టీకి గట్టి మద్దతు ఉంది. ప్రజల్లో బీజేపీపై మంచి ఆదరణ ఉంది. ప్రజల మళ్లీ బీజేపీని ఆదరిస్తారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుంది. కొంత మంది నాయకులు బయటికి వెళ్లడం వల్ల పార్టీకి వచ్చే నష్టం ఏం లేదు. పార్టీలో వందల మంది నేతలు ఉన్నారు. వందల మంది నేతల్ని పార్టీ తయారు చేసుకుంటుంది" అని తోమర్ అన్నారు.

తెలుగు ప్రజలకు పవన్ కల్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు

అమరావతి, జనవరి 14:తెలుగు ప్రజలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి తెలుగువారందరికీ ఆరోగ్యాన్ని, భోగభాగ్యాలను అందించాలని ఆకాంక్షించారు. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతు సౌభాగ్యంగా ఉండాలని కోరుకున్నారు. భారతీయ పండుగలన్నీ ప్రకృతి, పర్యావరణ ఆధారిత సంబరాలేనని తెలిపారు. ఆరుగాలం శ్రమించి చేతికొచ్చిన పంటను చూసుకుని రైతు మురిసిపోయే వేడుకే మన సంక్రాంతి పండుగ అని పేర్కొన్నారు. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతు సౌభాగ్యవంతంగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి తెలుగువారందరికీ మంచి ఆరోగ్యాన్ని, భోగభాగ్యాలను అందించాలన్నారు. భారతీయులందరికీ తన పక్షాన, జనసేన శ్రేణుల పక్షాన సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానని పవన్ కల్యాణ్ వివరించారు.

నాంపల్లి చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 14:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి చర్చి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ పట్టణ అర్బన్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి పిల్లి కనకయ్య నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ చిలక రమేష్ కూరగాయల కొమురయ్య కనికరపు రాకేష్ కత్తి కనకయ్య చిలివేరి శ్రీనివాస్,క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఏపీలో కొత్తగా మరో 4528 కరోనా కేసులు

న్యూఢిల్లీ, జనవరి 14:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజురోజుకు కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఏపీ వైద్యాధికారుల విడుదల చేసిన హెల్త్ బులెటిన్ ప్రకారం రాష్ట్రంలో కొత్తగా మరో 4,528 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్య 20,93,860 కు చేరింది. ఇందులో 20,61,039 మంది కోరోనా నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటి వరకు 14,508 మంది మహమ్మారి కారణంగా మరణించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 18,313 గా ఉంది. కాగా గడిచిన 24 గంటల్లో 418 మంది కోవిడ్ మహమ్మారి నుంచి పూర్తిగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులయ్యారని ఏపీ వైద్యాధికారులు పేర్కొన్నారు.

అయితే కోవిడ్‌తో ఇవాళ ఒకరు మరణించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,17,96,337 శాంపిల్స్‌ను పరీక్షించినట్టు వైద్యాధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో అనంతపూర్‌లో 300 పాజిటివ్ కేసులు, చిత్తూర్‌లో 1022, ఈస్ట్ గోదావరి327, గుంటూరులో 337, కృష్ణాలో166, కడపలో 236, కర్నూల్‌లో 164 విశాఖపట్టణంలో 992, శ్రీకాకుళంలో 385 పాజిటివ్ కేసులు నమోదైనట్టు వైద్యాధికారులు వెల్లడించారు. రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com